హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు గురువారం 17-6-1976

THE ANDHRA PATRIKA Regd.H/HD-23

సంపుటం : 63 సంచిక : 75 పుటలు 6 వెల : 25 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి పుష్కవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి!

వెలువడింది! పిక్చర్ ఫీల్డ్
రూ. 2/- నిమిషపు సినిమా మాసపత్రిక
వాణిశ్రీ దుఃఖాంతం * జయప్రద, జయసుధ, ప్రభ జయచిత్రం * వర్ణచిత్రాలు * N.R. నందిని కియచేసిన మిథునపక్షి ఆకర్షణీయకలు * అందమైన ఆఫ్‌సెట్ ముఖచిత్రం!
PICTURE FIELD 3 GOPALAKRISHNA IYER ST. T.NAGAR * MADRAS 17

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ భండారే చేత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి ప్రమాణం చేయించారు. అంతకు ముందు విమానాశ్రయంలో శ్రీ భండారే దంపతులకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ ప్రభృతులు స్వాగతం యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ భండారే పదవీ స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ రామచంద్ర దొండిబా భండారే నిన్న మధ్యాహ్నం 12 గంటలకు రాజభవన్‌లో పదవీ స్వీకారం చేశారు.

రాజభవన్ దర్బారు హాలులో జరిగిన ఈ ఉత్సవంలో శ్రీ భండారేచేత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్. ఓబులరెడ్డి పదవీ ప్రమాణం చేయించారు.

మొదట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. భగవాన్‌దాస్ శ్రీ భండారేను రాష్ట్ర గవర్నరుగా నియమిస్తూ, రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును చదివి వినిపించారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి ప్రమాణం చేయించిన పిమ్మట, శ్రీ భండారే కరతాళ ధ్వనులమధ్య ప్రమాణ పత్రంపై సంతకం చేశారు.

ప్రధాన న్యాయమూర్తి ఇంగ్లీషులో ప్రమాణ పత్రాన్ని చదువగా, శ్రీ భండారే ఇంగ్లీషులోనే ప్రమాణం చేశారు. ఆయన అంతరాత్మ 'సాక్షి'గా ఈ ప్రమాణం చేయడం జరిగింది.

వేదికపై శ్రీ భండారేతో వారి సతి శ్రీమతి శకుంతలాబాయ్ భండారే, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ ఆసీనులైనారు.

శ్రీ భండారే ప్రయాణించిన విమానం 25 నిమిషాలు ఆలస్యంగా హైదరాబాదు చేరినందువల్ల, పదవీ స్వీకారోత్సవం కూడా దాదాపు అంతసేపు ఆలస్యమైంది. మొదట నిర్ణయమైన ప్రకారం ఈ ఉత్సవం 11—40 గంటలకు జరుగవలసింది. ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రితోబాటు మంత్రులు, శాసన సభాపతి శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పరమాచారి వెంకటనారాయణ, న్యాయమూర్తులు, ప్రాంతీయ అభివృద్ధి సంస్థల అధ్యక్షులు శ్రీమతి బి. జయప్రద, శ్రీ సి. జగన్నాథరావు, సబ్ ఏరియా తాత్కాలిక కమాండర్ శ్రీ బి. ఆర్. గులాటి, తాత్కాలిక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. పి. నారాయణరావు, నగర తాత్కాలిక పోలీసు కమీషనరు శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు, కారి కల్నల్ శ్రీ గులాటి, రాష్ట్ర ప్రభుత్వ నగరపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్ర లూథర్, శాసనసభ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రనాయుడు, రోడ్డు రవాణాసంస్థ, వ్యవసాయ పరిశ్రమల సంస్థ, ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ సంస్థ అధ్యక్షులు శ్రీయుతులు పి. నరసింగరావు, యం. నారాయణరెడ్డి, బి. ప్రతాపరెడ్డి ప్రభృతులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అనేకమంది ఉన్నతాధికారులు, ఇతర అనధికారులు, కాంగ్రెసు నాయకులు హాజరైనారు.

గవర్నరు పెద్దకుమారుడు శ్రీ సురేంద్ర భండారే, కోడలు శ్రీమతి రంజనా భండారే, కుమారులు శ్రీ ప్రశాంత్, శ్రీ సంజయ్, కుమార్తె కుమారి సుజాత భండారే హాజరైనారు.

విమానాశ్రయంలో ఘనస్వాగతం

అంతకు ముందు శ్రీ భండారే ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరినపుడు, రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. శ్రీ భండారే, శ్రీమతి భండారే, వారి కుటుంబంలోని ఇతరులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ ప్రభృతులు పుష్పమాలలతో స్వాగతం చెప్పారు. తర్వాత మంత్రులు, శాసన సభాపతి, శాసనమండలి అధ్యక్షుడు, ఐ.జి.పి. శ్రీ నారాయణరావు, సైనికాధికారి కల్నల్ శ్రీ గులాటి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, అధికార ప్రముఖులకు పరిచయం చేశారు. అంతకు ముందు గవర్నరు సైనిక వందనం స్వీకరించారు. ముఖ్యమంత్రి వెంటరాగా, వారు కారులో రాజభవన్‌కు చేరుకున్నారు.

ప్రజలకు సందేశం

కొత్త గవర్నరు శ్రీ భండారే రాత్రి ఆకాశవాణి ద్వారా రాష్ట్ర ప్రజకు ఈ దిగువ సందేశం ఇచ్చారు : ఆంధ్రప్రదేశ్ అంటే అది నుంచీ నాకు చాలా ఇష్టం. బవుద్ధమత సంస్కృతులకు శతాబ్దాల తరబడి ఇది కేంద్రం కావటమే ఇందుకు కారణం. ఆంధ్ర ప్రజల ప్రగాఢమైన దేశభక్తి గలవారు. స్నేహపాత్రులు. సరసులు. ఉదార హృదయులు, స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ స్థానం వహించిన ఆంధ్రప్రదేశ్‌కు అపారమైన సహజ సంపద వుంది. వ్యవసాయానికి పెట్టింది పేరు. దేశ ఆర్థికాభివృద్ధికి ఈ రాష్ట్రం ఎంతో తోడ్పడగలదు. కష్టించి పని చేయగల ఈ రాష్ట్ర ప్రజలు ప్రధాన 20 అంశాల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరుపగలరని నా నమ్మకం. మీకు నావంతు శక్తి సేవ చేయటానికి మీ అందరి సద్భావ సహకారాలు నాకు లభింపజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలందరి శ్రేయస్సుకు ముఖ్యంగా బలహీన వర్గాల వారి సముద్ధరణకు కృషి చేయటమే నా కర్తవ్యంగా పెట్టుకుంటాను.

అస్సాంలో వరద బీభత్సం

గౌహతి, జూన్ 17: కాచార్ జిల్లాలో నదులన్నీ ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తుండటంతో జిల్లాలో నూటడెబ్బయి ఎంతో ప్రాంతం వరదనీట మునిగాయి. ప్రజలు నానా ఇక్కట్లకు గురైనారు. కాచార్‌తో మిగతా దేశంతోగల రైలు, రోడ్డు, విమాన మార్గాలు పూర్తిగా తెగిపోయాయి గతరాత్రి ఆలిఫాన్‌లో "సమాచార్"కు అస్సాం అటవీ శాఖమంత్రి డా. అతాఉర్ రహమాన్ తెలియజేశారు.

కరీంగంజ్ సబ్ డివిజన్‌లోని రామకృష్ణనగర్, సత్తర్‌ఖండి ప్రాంతాలలో వరదలో చిక్కుకుపోయిన 50 వేలమందికి వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహారం పొట్లాలు జారవిడవడం నిన్న ప్రారంభమైంది. మొత్తం మీద వరద పరిస్థితి ప్రమాదకరంగానే ఉందని మంత్రి వివరించారు. ఈయన జిల్లా ప్రధాన కేంద్రం సిల్చార్‌లో మకాంచేస్తున్నారు.

ధలాయి, గోల్బర్ ప్రాంతాలలో నది గట్లు తెగిపోయినందున సిల్చార్ పట్టణంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారైంది. క్రొంరాంగ్రి హరి, రంగపూర్ ప్రాంతాల ప్రజలను వరదనుంచి రక్షించేందుకు సైన్యం సహాయపడుతోంది.

20 వేల మందిని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సహాయ శిబిరాలకు తరలించారు. ఇంకా కొన్ని వేలమంది రోడ్లమీద, కట్టల మీద తలదాచుకుంటున్నారు. స్పీడ్ బోట్లు, వాటుపడవలను వినియోగించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో సైనికులు, పౌర పరిపాలనాధికారులు కలసి కృషిచేస్తున్నారు.

కాచార్ జిల్లా వరదబాధితుల సహాయార్థం ప్రధానమంత్రి జాతీయనిధి నుంచి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రు. 2 లక్షలు విలువ చేసే సరుకులు అధికారులు తెలియచేశారు. అదిగాక అస్సాం ప్రభుత్వం ఇంతవరకు మరో లక్ష రూపాయలు సహాయం ప్రకటించింది.

కరీంగంజ్ సబ్ డివిజన్ వరదనీటిలో మరో రెండు శవాలు బయటపడటంతో మృతుల సంఖ్య ఏడుకు పెరిగింది. చెట్టుకు నిక్కబొడిచిన పశువులు వరదలో కొట్టుకుపోయాయి. జిల్లాలో ప్రభుత్వ ప్రయివేటు భవనాలు 30 వేలకు పైగా దగ్ధమైనాయి. పలు ప్రాంతాలలో ఒకటి నుంచి నడుం లోతు నీరు నిలిచి వుండటంతో 90 శాతం పంటనాశనమైంది.

సుఖాడియా పదవీ స్వీకారం

మద్రాసు, జూన్ 17: తమిళనాడు గవర్నరుగా శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ఉదయం పదవీ స్వీకారం చేశారు.

మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ పి. ఎస్. కైలాసం శ్రీ సుఖాడియాచే ప్రమాణ స్వీకారం చేయించారు.

చరిత్రాత్మకమైన రాజాజీ హాలులో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు, పార్లమెంటుసభ్యులు, దివంగత వ్యవహర్తలు తదితరులు హాజరయ్యారు.

అత్యంత బలహీన వర్గాలకు వాడకం అప్పుల మంజూరీ పథకం

బెంగుళూరు, జూన్ 17 : అత్యంత వెనుకబడిన వర్గాలకు వాడకం అప్పులు ఇచ్చేందుకు ఈ సంవత్సరం కావలసిన వనరులలో పదూడింట రెండు వంతులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా సమకూర్చుతుంది.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ సంగతిని నిన్న నిక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రకటించారు. గ్రామీణ పరపతి సమస్యల గురించి చర్చించేందుకు ఏర్పాటైన ఈ సమావేశానికి అస్సాం, బెంగాల్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి ఒరిస్సా వ్యవసాయ మంత్రి హాజరైనారు.

సమావేశానంతరం ఒక అధికారి పత్రికల వారికి ఇట్లా తెలియజేశారు : మిగతా ఒక వంతు వనరులను రాష్ట్రాలు సేకరించుకోవాలి. కేంద్రం ఇచ్చే అప్పును రెండేండ్లలో తిరిగి చెల్లించాలి. ఒక రిజర్వు నిధి కూడా ఏర్పాటు అవుతుంది. దానికి కేంద్రమూ, రాష్ట్రాలూ సమంగా డబ్బు ఇవ్వవలసి వుంటుంది. ఈ సంవత్సరం కావలసిన 170 కోట్లలో 115 కోట్లు సహకార సంఘాల నుంచి లభిస్తాయి. మిగతా 55 కోట్లు రాష్ట్ర సంస్థల నుంచి అప్పుగా లభించాలి. ఆయా రాష్ట్రాల అవసరాలు లెక్క చేసేందుకు కేంద్రం కొన్ని బృందాలను పంపుతుందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశంలో చెప్పారు.

అత్యంత వెనుకబడిన వర్గాలకు ఇచ్చే 'వాడకం అప్పులు' ఏ విధంగా వుండాలనేది చర్చించబడింది. వ్యవసాయపు పనులు లేని తరుణంలో 'నిరుపేద' అయిన వారు వాడుకునేందుకు ఒక అప్పు ఇవ్వాలని భావించడమైంది. ఇది సాలుకు 75 రూపాయలు. ఈ అప్పులు ఇవ్వటానికి తగిన సాధనం లేని వర్గాలకు వైద్యం, వివాహ ఖర్చులకు రు. 250లు, విద్యకు రు. 100లు, మతసంబంధమైన కార్యకలాపములకు, అంత్యక్రియలకు రు. 75లు ఇవ్వాలని సమావేశం సిఫార్సు చేసింది. ఆయా వ్యక్తుల స్థోమతను బట్టి, పోలీసు ఏమీ తేకుండానే ఈ అప్పులు ఇవ్వబడతాయి. ఈ అప్పులు తిరిగి రాబట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం పౌరికి ఉద్యోగ కార్యక్రమాలు ఏర్పాటాలి. ఆ రీత్యా వారికి ప్రదానమైన జీతం నుంచి అప్పు సొమ్మును రాబట్టాలి. పట్టీ నామమాత్రంగా వుంటుంది. వ్యక్తి తాహతును బట్టే సొమ్ము రాబట్టే దాలు దాలు నిర్ణయించాలి. ఇచ్చిత వైన నిబంధనలంటూ వుండరాదు.

సమావేశం ఒక అధికారి పత్రికల వారికి ఇట్లా తెలియజేశారు : మిగతా ఒక వంతు వనరులను రాష్ట్రాలు సేకరించుకోవాలి. కేంద్రం ఇచ్చే అప్పును రెండేండ్లలో తిరిగి చెల్లించాలి. ఒక రిజర్వు నిధి కూడా ఏర్పాటు అవుతుంది. దానికి కేంద్రమూ, రాష్ట్రాలూ సమంగా డబ్బు ఇవ్వవలసి వుంటుంది. ఈ సంవత్సరం కావలసిన 170 కోట్లలో 115 కోట్లు సహకార సంఘాల నుంచి లభిస్తాయి. మిగతా 55 కోట్లు రాష్ట్ర సంస్థల నుంచి అప్పుగా లభించాలి. ఆయా రాష్ట్రాల అవసరాలు లెక్క చేసేందుకు కేంద్రం కొన్ని బృందాలను పంపుతుందని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశంలో చెప్పారు.

అత్యంత వెనుకబడిన వర్గాలకు ఇచ్చే 'వాడకం అప్పులు' ఏ విధంగా వుండాలనేది చర్చించబడింది. వ్యవసాయపు పనులు లేని తరుణంలో 'నిరుపేద' అయిన వారు వాడుకునేందుకు ఒక అప్పు ఇవ్వాలని భావించడమైంది. ఇది సాలుకు 75 రూపాయలు. ఈ అప్పులు ఇవ్వటానికి తగిన సాధనం లేని వర్గాలకు వైద్యం, వివాహ ఖర్చులకు రు. 250లు, విద్యకు రు. 100లు, మతసంబంధమైన కార్యకలాపములకు, అంత్యక్రియలకు రు. 75లు ఇవ్వాలని సమావేశం సిఫార్సు చేసింది. ఆయా వ్యక్తుల స్థోమతను బట్టి, పోలీసు ఏమీ తేకుండానే ఈ అప్పులు ఇవ్వబడతాయి. ఈ అప్పులు తిరిగి రాబట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం పౌరికి ఉద్యోగ కార్యక్రమాలు ఏర్పాటాలి. ఆ రీత్యా వారికి ప్రదానమైన జీతం నుంచి అప్పు సొమ్మును రాబట్టాలి. పట్టీ నామమాత్రంగా వుంటుంది. వ్యక్తి తాహతును బట్టే సొమ్ము రాబట్టే దాలు దాలు నిర్ణయించాలి. ఇచ్చిత వైన నిబంధనలంటూ వుండరాదు.

ఈ అప్పులు ఇవ్వటానికి తగిన సాధనం లేని వర్గాలకు వైద్యం, వివాహ ఖర్చులకు రు. 250లు, ప్రాథమిక సహకార సంఘమేనని శ్రీ శివ రామన్ కమిటీ చేసిన సూచనతో ముఖ్యమంత్రులు ఏకీభవించారు. పంచాయతీల ద్వారా కూడా ఈ పని చేయవచ్చునని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సూచించారు. ఇదే రాష్ట్రంలో పంచాయతీల ద్వారా ఒకరోటి రూపాయలు ఈ విధమైన అప్పులుగా ఇవ్వబడినట్లు, ఆయన చెప్పారు.

బెంగాలు ముఖ్యమంత్రి ప్రస్తుతం ఇలుపంటి దానికి వనరులు సమీకరించటం రాష్ట్రాల వల్ల కాదని కేంద్రమే పూర్తిగా గానీ, సూటి370 వంతులుగానీ సరఫరాచేయాలని అన్నారు. ఈ మాటను మిగతా ముఖ్యమంత్రులందరూ బలపరిచారు.

ఉక్కు ఫాక్టరీ అధికారి ఇంటిపై దాడి: రు50 లక్షలు స్వాధీనం

విశాఖపట్నం, జూన్ 17 : విశాఖ ఉక్కు ఫాక్టరీకి సంబంధించిన భూమి సేకరణ ప్రత్యేకాధికారి శ్రీ ఎ. పిచ్చయ్య కొత్త ఇంటిపై ఎ. సి. బి. పోలీసు బృందం నిన్న దాడి జరిపి, సుమారు రు. 50 లక్షలు, నగదు, బంగారు, నగలు, గుప్తాదాయాన్ని తెలిపే కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఇచ్చితమైన దాపుడు ఆస్తులు, స్వాధీనం చేసుకున్న యితర పత్రాల వివరాలు తెలియడం లేదు. సోదా యింకా జరుగుతూ వున్నది.

వాల్తేరు రేంజి డిప్యూటి పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి. శంకరరావు నాయకత్వాన ఏ. సి. బి. అధికారుల బృందం నిన్న రాత్రి 8 గంటలకు పిచ్చయ్య ఇంటిలో ప్రవేశించింది. వారు ఆ రాత్రి ప్రద్దుపోయాక బయటకు వచ్చారు. నిన్న ఉదయం మళ్లీ పిచ్చయ్య ఇంటికి వెళ్లి సోదా కొనసాగించారు.

లారీ డ్రయివర్ల సహకార సంఘం నిర్వాహకుల తొలగింపు

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జూన్ 17 : స్థానిక లారీ, డ్రైవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ తాలూకు సుమారు ఎనభై వేల రూపాయలు గల్లంతు కావటానికి కారకులన్న ఆరోపణతో సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి శంకర్‌లను ఆ పదవుల నుంచి తొలగించుతూ సభ్యులు గల సొసైటీ జనరల్ బాడీ తీర్మానించింది. ఆ సొసైటీ లారీని నిర్వహించటానికీ, డబ్బు లావాదేవీలు, ఆఫీసు వ్యవహారాలు చూడటానికీ శ్రీయుతులు బి. కొమరయ్య, మహ్మద్ యాకూబ్, ఎం. షణ్ముగంలను ఒక ఉపసంఘంగా నియమించింది.

15న జరిగిన ఈ సభకు అధ్యక్షుడు మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు.

ఆ ముగ్గురిని పదవుల నుండి తొలగించినందున ఖాళీ పడిన స్థానాలకు త్వరలో ఎన్నికలు జరుపాలని కూడ నిర్ణయించింది.

కారణం చెప్పకుండా నిర్బంధం: 2 ఏండ్లకు పొడిగిస్తూ ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జూన్ 17: అంతరంగికభద్రతా చట్టం (మిసా) సెక్షను 16 (ఎ) ను సవరిస్తూ రాష్ట్రపతి నిన్న ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈ రీత్యా 16 (ఎ) క్రింద ఏ వ్యక్తినైనా కారణం చెప్పకుండా 24 నెలలు నిర్బంధంలో వుంచవచ్చు.

అత్యవసర పరిస్థితిని సమర్థవంతంగా సంబాళించడానికి కేంద్రమంత్రిమండలి ఈ నిర్ణయం తీసుకున్నదని ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

1975 జూన్ 25వ తేదీన మొదటి ఆర్డినెన్సు అమలులోకి వచ్చింది. దాని ప్రకారం కారణం చెప్పకుండా 12 నెలలు నిర్బంధంలో వుంచవచ్చు. నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తులపై ప్రతిమూడు మాసాలకు అధికారులు విచారణ జరిపి విడుదల గురించిన నిర్ణయాలు తీసుకోవచ్చునని ఆ తర్వాత ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వులను అనుసరించి చాలమందిని విడుదల చెయ్యడం కూడా జరిగింది.

ఈ ఆర్డినెన్సు తక్షణం అమలులోకి వస్తుంది.

హైదరాబాదులో టి. వి. కేంద్ర స్థలం

హైదరాబాదు, జూన్ 17 : టెలివిజన్ కేంద్రం నిర్మించడానికి హైదరాబాదులోని ఆస్మాన్‌గడ్‌లో ఒక స్థలాన్ని నిర్ణయించడం జరిగిందని దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ శ్రీ పి. వి. కృష్ణమూర్తి తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వం ఈ స్థలాన్ని దూరదర్శన్‌కు అప్పగించగానే నిర్మాణం ఆరంభమవుతుందని జయన అన్నారు.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 17 : నగరం వాతావరణం నిన్న ఈవిధంగా వుంది:— అత్యధిక ఉష్ణోగ్రత— 35 సెం. అత్యల్ప ఉష్ణోగ్రత— 23 సెం. గాలిలో తేమ— 74 శాతం.

ఈరోజు సాయంత్రం, రాత్రి ఒకటి రెండు జల్లులు పడవచ్చు.

వరదలో 7. కి. మీ. కొట్టుకుపోయి బతికి బయటపడిన పసిపిల్లలు

గౌహతి, జూన్ 17 : వరద ప్రవాహంలో ఏడు కిలో మీటర్ల ప్రయాణం చేసిన ఇద్దరు పిల్ల, బ అదృష్టవశాత్తూ బ్రతికి బయటపడిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

కచార్ జిల్లాలో ఒక గ్రామాన్ని వరదలు చుట్టుముట్టగా ప్రమాదం నుండి రక్షించుకోడానికి ఒక కుటుంబం వారు చిన్న దోనెలాంటి దాన్ని తయారు చేసుకున్నారు. అందులో 6 మాసాలు, 18 మాసాలు వయసు కల ఇద్దరు పిల్లలను వుంచారు. అంతలో ఒక పెద్ద రెలటం దోనెను నీటి ప్రవాహంలోకి లాక్కుపోయింది. అలా ఆ పసిపిల్లలు ఏడు కిలోమీటర్ల దూరం ఉధృతమైన వెరటాలలో ప్రయాణం చేశారు.

పిల్లల ఏడుపు విని ఒక చేపలు పట్టువాడు ఆ దోనెను ఒడ్డుకు చేర్చాడు. తర్వాత వారిని అక్కడగస్తీ తిరుగుతున్న సైన్యానికి అప్పగించాడు. దుఃఖంలో మునిగి వున్న తండ్రికి ఆ పిల్లల్ని వారు అప్పగించారు.

న్యూయార్కు ప్రతిమార్కెట్

న్యూయార్కు, జూన్ 17:

హోమింగ్—జులై	75.85
క్లోజింగ్ ,,	78.08

20 అంశాల ఆరిక కార్యక్రమం అమలు అభివృద్ధి సమీక్షకు జిలావారీ సమావేశాలు

హైదరాబాదు, జూన్ 17: 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు అభివృద్ధిని సమీక్షించడానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లావారీ సమావేశాలను ఏర్పాటు చేస్తారని కార్మిక, ఉపాధి, పునరావాస శాఖామంత్రి శ్రీ టి. అంజయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమం అమలు ప్రారంభించి ఒక సంవత్సరం అయింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికుల సంక్షేమ పథకాలు, వివిధ కార్మిక చట్టాల అమలు. అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్, వెట్టిచాకిరి రద్దు, ఇ.ఎస్.ఐ. పథకం అమలు, మాజీ సైనికుల సంక్షేమం, కార్మికుల తొలగింపునకు సంబంధించి పారిశ్రామిక సంబంధాలు, సమ్మెలు కనీస వేతనాల పథకాలను అమలు జరుపుతున్నారు.

ఈ సమావేశాలకు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహిస్తారు. ఫాక్టరీలు, బాయిలర్ల చీఫ్ ఇన్‌స్పెక్టరు, ఉపాధి శిక్షణశాఖ డైరెక్టర్, ఇ.ఎస్.ఐ. డిప్యూటీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక, నావిక, వైమానిక మండలి డైరెక్టర్, కార్మికశాఖ కమీషనర్ ఈ సమావేశానికు హాజరవుతారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంతో సహకరించే ముఖ్యమైన సంఘాలు, కార్మిక సంఘాలన్నీ తమ ప్రతినిధులను పంపవచ్చు.

సమావేశానికి హాజరు కావాలని సంబంధిత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. దిగువ తెల్పిన కార్యక్రమం ప్రచారం సన్నివేశాలు జరుగుతాయి.

జగ్గయ్యపేట: జూన్ 20, వరంగల్: జూన్ 25, విశాఖపట్నం: జూన్ 29, శ్రీకాకుళం: జూన్ 30, కరీంనగర్: జులై 2, నిజామాబాద్‌నగర్: జులై 3, హైదరాబాదు నగరం—జిల్లా: జులై 5, నెల్లూరు: జులై 9, విజయవాడ: జులై 10, ఒంగోలు: జులై 14, గుంటూరు: జులై 14, జులై 15 ఉదయం, ఏలూరు: జులై 15 సాయంత్రం, కాకినాడ: జులై 16, నిజామాబాదు: జులై 19, ఆదిలాబాదు: జులై 20, కర్నూలు: జులై 23, కడప: జులై 24, నంగారెడ్డి: జులై 27, నల్గొండ: జులై 29, అనంతపురం: ఆగస్టు 2, చిత్తూరు: ఆగస్టు 3.

బిటన్‌లోని ఆసియన్లకు ప్రధాని హామీ

లండన్, జూన్ 17: బిటన్‌లోని ఆసియా వైద్యులకు రక్షణ యిస్తామనటానికి తమ ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుందని ప్రధాన మంత్రి జేమ్స్ కల్లఘాన్ వాగ్దానం చేశారు.

గత వారం ఒక భారతీయ యువకుడు హత్య చేయబడటం, ఆ తరువాత తెల్పవారికీ ఎల్లవారికీ చెందేగిన సంఘర్షణలో ఒక శ్వేత జాతి యువకుడు హత్య చేయబడటంవల్ల ఏర్పడిన పరిస్థితిపై కామన్స్‌లో ఒక ప్రకటనచేస్తూ ప్రధానమంత్రి ఆసియనులు శ్రమజీవులనీ, ఇతర పౌరులంటేనే బ్రిటన్‌లో వారు కూడా నిర్భయంగా జీవించవలసినవారనీ అన్నారు.

బి. టెక్, పవేశ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 17 : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్శిటీ నిర్వహించిన బి. టెక్ ప్రవేశ పరీక్షా ఫలితాలు వెల్లడించబడినాయి. ఉత్తీర్ణులైన వారిలో ఎవరిని ఏ కోర్సులు ఎంచిందీ అనంతపురం, ఇంజనీరింగు కాలేజి ప్రిన్సిపాలు తెలియపరుస్తారు.

రాష్ట్రగౌడమహాసభ

హైదరాబాద్, జూన్ 17 : ఆంధ్రప్రదేశ్ గౌడ మహాసభ 19వ తేదీ ఉదయం 11 గం.లకు హిమాయత్‌నగర్‌లోని గౌడ హాస్టలులో జరుగుతుంది. ఈ కులం ప్రజల విద్యా, ఆర్థిక, సామాజిక సమస్యలను గూర్చి చర్చలు జరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మహాసభ ప్రారంభోపన్యాసం చేస్తారు. గౌడ హాస్టల్ రజతోత్సవాలను కూడా ప్రారంభిస్తారు. మాజీ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహిస్తారు.

గౌడ హాస్టలు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ టి. బాలాగౌడ్, కె. రాజలింగంగౌడ్ నిన్న సాయంత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 40 లక్షల గౌడ కులం ప్రజలలో ఒక శాతం కూడా విద్యావంతులు లేరనీ, నిరక్షరాస్యత తొలిగితే తప్ప వారు సంఘంలో వృద్ధిలోకి రాలేరనీ అన్నారు. ప్రభుత్వ మద్యనిషేధ విధానాన్ని హర్షిస్తున్నామనీ, అయితే అదే సమయంలో ప్రభుత్వంపై గౌడులకు ఇతర జీవనాధారం కల్పించవలసిన నైతిక బాధ్యత వుందనీ వారు అన్నారు.

విదేశీ ప్రముఖులకు యికపై మావో దర్శనం బంద్

పెకింగ్, జూన్ 17: వృద్ధాప్యంవల్ల, కార్యభారం వల్లా చైనాపార్టీ అధ్యక్షుడు మావ్‌సేటుంగ్ విదేశీ ప్రముఖులను కలుసుకొనజాలరని చైనా విదేశాంగ శాఖ సమాచార విభాగం ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

82వ సంవత్సరం నడుస్తున్న మావ్‌సేటుంగ్‌కూ చైనా వచ్చే విదేశీ ప్రముఖులకూ మధ్య సమావేశాలు ఏర్పాటుచేయరాదని చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

చైనాను దర్శించిన నుంగాసే అధ్యక్షుడు రతుకా గండెశానికి తిరిగి వెళ్లిన పుంగ విమానాశ్రయానికి వచ్చిన విలేఖరులతో ఆయన ఈ విషయం చెప్పారు. అంతకు ముందు వివరించటానికి నిరాకరించారు. 14 నెలల కాలంలో మావోను కలుసుకొనకుండా పెకింగ్ నుండి తిరిగి వెళ్లిన దేశాధ్యక్షుడు శ్రీ రత్సిరకా ఒక్కడే.

పెకింగ్‌లో మావోను దర్శించిన విదేశీ ప్రముఖులు పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో.

ఇటీవల వెలువడిన మావో ఫోటోలు చెరి విజన్ దృశ్యాలు ఆయన బలహీనతను సూచిస్తున్నాయి. కుర్చీలో కూలబడి తల వెనుక్కు వాల్చిన ఫోటో ఒకటికూడా యిటీవల ప్రచురించబడింది.

పడవబోల్తా: 25 మంది మృతి

కలకత్తా, జూన్ 17: మూర్షిదాబాద్ జిల్లా రఘునాథ్‌గంజ్ వద్ద భగీరథీ నదిలో ఒక పడవ తిరగబడి పోయిన కారణంగా అందులో ప్రయాణిస్తున్న 25 మంది ప్రాణాలు కోల్పోయారు. 45 మంది ప్రాణాలతో బయటపడారు.

కనబడుట లేదు
దుగ్గిశెట్టి నాగేంద్రప్రసాద్
వయస్సు : 19 సం: ఎత్తు : సుమారు అడుగులు 5.3. వామనచాయ, బక్కపలచగా వుంటుంది. 20 రోజులుగా కనిపించుటలేదు. ఎచ్చట వ

ఆంధ్ర సచిత్రవారపత్రిక చదవండి

ది ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

టెండరు నోటీసు నెం. 7/CDE/76-77

ఈ క్రింద తెలిపిన వివరముల ప్రకారము మిల్క్ స్టోరేజి టాంకులను సప్లై చేయుటకు ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్, హైదరాబాదు వారికి మరియు వారి తరపున సీలు వేసిన టెండర్లు కార్పొరేషన్ కార్యాలయము వకు 13—7—1976 వ తేదీ మధ్యాహ్నం 2—00 గంటల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పనిపేరు	ధరావతు సొమ్ము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకొను చివరి తేది	దరఖాస్తు దారులకు టెండరు షెడ్యూళ్ళు అమ్ముతేదీలు	టెండరు షెడ్యూళ్ళు తెరుచుతేది మరియు కాలము	టెండరు అందుకొను టకు ఆఖరు తేది	కాంట్రాక్టు స్వభావము	సప్లైకి నిర్ణీత కాల పరిమితి
1.	10,000 లీటర్లు మరియు 6,000 లీటర్లు కెపాసిటీగల స్టెయిన్‌లెస్ స్టీల్ వెర్టికల్ / హరిజెంటల్ సిలిండ్రికల్ ఇన్సులేటెడ్ మిల్క్ స్టోరేజి టాంకులను సప్లై చేయుట	మొత్తము విలువలో 2½%	రు. 31.50	23.6.76	24.6.76 నుండి 30.6.76 వ తేదీవరకు	13.7.76	13.7.76 వ తేదీ మధ్యాహ్నం 2—30 గంటలు	కె2	ఆర్డరు ఇచ్చిన తేదినుండి 1 (ఒక) నెల

2. ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్, హైదరాబాదువారి పేరున రు: 31—50 లు రొక్కముగా గానీ లేక డిమాండు డ్రాఫ్ట్ రూపముగా గానీ కెనరా బ్యాంకు హైదరాబాదులో చెల్లింపబడునట్లు చెల్లించి చీఫ్ డెయిరీ ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్, హైదరాబాదువారి కార్యాలయమునకు టెండరు షెడ్యూళ్లకై ముందుగా దరఖాస్తులు పంపి, 23—6—76 వ తేదీవరకు ఏ పని దినమునైనా టెండరు షెడ్యూళ్ళు పొంద వచ్చును. దరఖాస్తుదారులకు టెండరు షెడ్యూళ్ళు 24—6—1976 నుండి 30—6—1976 వ తేదీ వరకు సప్లయి చేయబడును.

3. ఎట్టి పరిస్థితులలోను టెండరు డాక్యుమెంట్ల ఖరీదు వాపసు యివ్వబడదు.

4. ధరావతు సొమ్ము క్రాసు చేసిన బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రై) లిమిటెడ్, హైదరాబాదు వారిపేర కెనరా బ్యాంకు, హైదరాబాదులో చెల్లింపబడునట్లు చెల్లింపవలెను. ధరావతు సొమ్ములేని టెండర్లు నిరాకరింపబడగలవు.

5. పోస్టు ద్వారా పంపిన టెండరు డాక్యుమెంట్లు సరిగా చేరకపోయిననూ లేక ఆలస్యమైననూ ఈ కార్పొరేషన్ బాధ్యత వహింపదు.

చీఫ్ డెయిరీ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు
కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్,
హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

పార్టు టెండరు నోటీసు నెం. 13/సి ఇ/76 తేది 10-6-1976

ఈ దిగువ పనులు చేయుటకు రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌లో రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యొక్క ఆ యా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల కార్యాలయములలో ఈ దిగువ తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 2—00 గంటల వరకు విడివిడిగా సీలువేసిన టెండర్లు అందుకొనబడును. ప్రజా పనులశాఖ (ఆర్ అండ్ బి) రైల్వేలు, పురపాలక సంఘాలు వగైరాలయొక్క కంట్రాక్టర్లు తాము కార్పొరేషన్‌లో తమ పేరును రిజిష్టరు చేయించుకొనెదమను షరతుకు లోబడి టెండరును దాఖలు చేయవచ్చును. టెండర్లు అందుకొనిన దినమునే మధ్యాహ్నం 2—30 గంటలకు తెరువబడును. టెండరుదారులు లేక టెండరుదారులయొక్క అధికారము పొందిన ప్రతినిధులు టెండర్లు తెరచు సమయమున హాజరగుటకు అనుమతింపబడెదరు.

వరుస నెంబరు	పనిపేరు	పని యొక్క సుమారు విలువ	ధరావతు సొమ్ము: టెండరుతో 1½% వంతున డి. డి.	ధరావతు సొమ్ము: ఒప్పంద సమయమున 1%	పూర్తి చేయుటకు కాల పరిమితి	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు అందుకొను తేది	కాంట్రాక్టు స్వభావం	టెండర్లు అందుకొను అధికారి
1	2	3	4	5	6	7	8	9	10
1.	పీలేరునందు గేరేజీలు, వివిధ రకములైన భవనములు మరియు (స్ట్రక్చర్లు ప్రహరిగోడ, యార్డుపని వగైరాల వంటి సివిలు ఐటములతో బస్సు డిపోను నిర్మించుట.	రు. 3.75 లక్షలు	రు. 5625	రు. 3750	ఆరు నెలలు	రు. పై 52.50	5.7.76	ఎల్.ఎస్	ఎగ్జిక్యూటివు ఇంజనీరు, కడప
2.	కాళహస్తినందు గేరేజీలు, వివిధ రకములైన భవనములు, మరియు (స్ట్రక్చర్లు ప్రహరిగోడ, యార్డుపని వగైరాలవంటి సివిలు ఐటములతో బస్సు డిపోను నిర్మించుట.	5.3 లక్షలు	7950	5300	ఆరు నెలలు	52.50	5.7.76	ఎల్.ఎస్	—డిటో
3.	మదనపల్లినందు గేరేజీలు, వివిధ రకములైన భవనములు, మరియు (స్ట్రక్చర్లు, బార్డ్స్) వైరు ఫెన్సింగు యార్డు పని వగైరాలవంటి సివిలు ఐటములతో బస్సు డిపోనునిర్మించుట	3.40 లక్షలు	5100	3400	ఆరు నెలలు	52.50	5.7.76	ఎల్.ఎస్	—డిటో
4.	కోరాడునందు బస్సు స్టేషనును నిర్మించుట.	2.00 లక్షలు	3000	2000	ఆరు నెలలు	52.50	30.6.76	ఎల్.ఎస్	ఎగ్జి. ఇం., విజయవాడ
5.	ఏలూరులో డిపో ఆఫీసుపైనమొదటి అంతస్తును నిర్మించుట.	0.8 లక్షలు	1200	800	ఆరు నెలలు	25.50	30.6.76	ఎల్.ఎస్	—డిటో
6.	భద్రాచలం బస్ స్టేషన్‌లో ప్రహరీగోడ నిర్మించుట & యార్డు పనినిచేయుట	0.5 లక్షలు	750	500	ఆరు నెలలు	25.50	30.6.76	కె—2	—డిటో
7.	భద్రాచలంనందు బస్సు స్టేషనువద్ద షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించుట.	0.3 లక్షలు	450	300	మూడు నెలలు	10.20	30.6.76	కె—2	—డిటో

1. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యొక్క ఏదైనా బ్రాంచిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యొక్క ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పేరన బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి, సదరు బ్యాంకు డ్రాఫ్టును టెండరు డాక్యుమెంట్ల సప్లై కొరకు పంపు దరఖాస్తునకు జత పరచి, ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఈ దిగువ తెలిపిన తేదీలకు మించకుండా చేరునట్లు పంపవలెను. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు లేక మరియు లేక తేదీ తరువాత అందుకొనబడిన దరఖాస్తులు నిరాకరింపబడుగలవు. టెండరు డాక్యుమెంట్లు స్వయముగానీ లేక వారి అధికారము పొందినవిజంట్ల ద్వారా గాని లేక పోస్టేజి ఖర్చుల నిమిత్తం అదనముగా రు. 1—50 లు చెల్లించి పోస్టు ద్వారాగానీ పొందవచ్చును. అయితే పోస్టు ద్వారా టెండరు డాక్యుమెంట్లు పంపునప్పుడు పోస్టులు రవాణాలో జరిగే ఆలస్యమునకు టెండరుదారే బాధ్యత వహింపవలెను.

2. ఎట్టి కారణములు తెలుపకుండా ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారము ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యొక్క కడప మరియు విజయవాడలలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు కలిగియున్నారు.

3. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

4. టెండరుదారులు ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటును టెండరునకు జత పరచవలెను.

5. పరిశీలనార్థం ప్లానులు ఈ క్రింది సంతకందారు / ఆయా పనులకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువద్ద లభింపగలవు.

6. ఐటము నెం: 1 నుండి 3 వరకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 25—6—76. మరియు ఐటము నెం: 4 నుండి 7 వరకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 22—6—76.

7. ఐటము నెం: 1 నుండి 3 వరకు 26—6—76 నుండి 3—7—76 వ తేదీ వరకు మరియు ఐటము నెం: 4 నుండి 7 వరకు 23—6—76 నుండి 29—6—76 వ తేదీవరకు పనియొక్క ప్రతి ఐటమునకు ఎదురుగా చూపబడిన ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడును.

స్థానం: హైదరాబాదు.
తేది: 10, జూన్, 1976.

చీఫ్ ఇంజనీరు (సివిల్)



గురువారం జూన్ 17

హైదరాబాదు-ఎ

ఉ: 6—10 భక్తిరంజని: మేలుకొలుపు వయోగారంగదాసు, త్యాగరాజ, స్వాతితిరునాళ్ కృతులు 7—30 చిత్రసీమ 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 పి. కుప్పస్వామి: వయొలిన్.

మ: 12—05 పి.కుప్పస్వామి: వయొలిన్ 12—20 హిందీపాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1.20 పాడి—పంట 1—30 గ్రామలక్ష్మి

సా: 5—30 సంస్కృత పరిచయం 5—45 పి.కుప్పస్వామి: వయొలిన్ 6—35 గ్రామసీమలు 6—55 మాటా—మంతి 7—15 ఇల్లు—వాకిలి రైతులేఖావళి, సినిమా పాట జొన్న సుంకర రకాలు— నాఅనుభవం పరిచయం 7—45 ఈ నాటి విషయం 8—00 పున్నమ్మ పూజ—నాటిక రచన: బి. సుభద్రాదేవి 8—15 పదాలు పద్మజ, ఇందిర 8—30 చిత్రగీంచవలెను 8—45 జానపద గేయాలు 9—30 నాటకం (విజయవాడ నుండి)

హైదరాబాదు-బి

ఉ: 9—05 కె. ఎస్. బేగ్: గానం

మ: 1—45 వాద్య సంగీత్ 2—20 ఫిల్మీగానే 2—30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగమ్ సంగీత్

రా: 8—05 ఆజ కా నాటక్ 8—25 వాద్య సంగీత్ 8—35 సుగమ్ సంగీత్ 9.00 కె. ఎస్. బేగ్ : గానం 9—30 నైరంగ్

యువవాణి

ఉ: 7—05 కర్ణాటక సంగీతం జి. జ్యోతిర్మయి: గానం 7—20 పాశ్చాత్య సంగీతం 7—50 రేడియో కళాశాల మనదేశంలో కంప్యూటర్ల పాత్ర— సి.డి. మూర్తితో పరిచయం చిత్రసీమ 8—30 యూనివర్శిటీకే తల్పా కేలియే

సా: 5—30 ఉర్దూ కార్యక్రమం 6.10 కర్ణాటక సంగీతం కె. బి. సుందరి: గానం 7—05 పల్లెపట్టు, సమర్పణ: భువనగిరి యువజనమండలి చిత్రసీమ, వార్తాలహరి

విజయవాడ

ఉ: 6—10 భక్తిరంజని: దేశభక్తి గేయం రామదాసు కీర్తనలు సన్నతి గీతాలు 7—30 సంగీతశిక్షణ (జానియర్లకు) 7—45 చిత్రతరంగిణి 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 షేక్ సైదుల్ సాహెబ్: నాద స్వరం

మ: 11—45 చిత్రతరంగిణి 12—05 షేక్ సైదుల్ సాహెబ్: నాదస్వరం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రతరంగిణి 1—20 పసిడి పంటలు 1—30 గ్రామలక్ష్మి 2—10 చిత్రతరంగిణి

సా: 5—30 సంస్కృత పరిచయం 5—45 ఎమ్.డి. రామనాథన్: గానం 6—30 యువవాణి పొగను గురించి పది మాటలు— సంగం మలుపు—కథానిక 7—15 పంట సీమలు, పసిపట్లు 7—45 హైదరాబాదు వరె 8—00 నాటిక 8—15 పద్యపఠనం 8—25 రసమాధురి 8—30 పాన్—పొగడ 8—35 వాద్య బృందం 9—15 వెలుగు— చీకటి— చిత్రకళ: ఎస్.ఎస్. చామకూర్‌తో ఇష్టా గోష్టి 9—30 ఆదోజగత్ సహోదరులు— ప్రత్యేకనాటకం, రచన: హెచ్. వి. కె. సీతారామస్వామి

కడప

ఉ: 6—10 భక్తిరంజని: అధ్యాత్మరామాయణకీర్తనలు 6—40 సుభాషితాలు సి.హెచ్. వెంకటసుబ్బయ్య 7—30 కర్ణాటక సంగీతం: డి. చెంగల్ రాయులు: గానం 8—30 చిత్రమంజరి

మ: 12—05 చిత్రహరి ఆత్మీయులు నుండి 1—00 కర్ణాటక సంగీతం డి. చెంగల్ రాయులు: గానం

సా: 5—45 మధుర స్మృతి 6—05 స్థానిక పకటనలు 6—50 రాయలసీమ ధరలు 7—15 పాడి పంటలు రైతుల ప్రశ్నలకు జవాబులు, తొలకరిమెట్ట సేద్యం పాలంపనులు— టి. నారాయణరావుతో పరిచయం 8—15 తెలుగులో కవి సమయాలు— కె. గోపాలకృష్ణయ్య ప్రసంగం

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

రా: 9—15 సంస్కృతి కార్యక్రమం: మధురిమ— సాహిత్య పత్రికా కార్యక్రమం

మద్రాసు-బి

మ: 1—30 మహిళామండలి: స్త్రీల కార్యక్రమం

క్రీడారంగం

నర్సింగరావు, చౌడమ్మకు జాతీయ టెన్నికాయిట్ సింగిల్స్ టైటిల్స్

హైదరాబాద్, జూన్ 16: ఇక్కడ జరిగిన జాతీయ టెన్నికాయిట్ పురుషుల సింగిల్స్ పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కె. ఎస్. నరసింగరావు, శ్యామ్‌ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) ను 21—11, 21—15 స్కోర్‌తో వోడించి చాంపియన్‌షిప్ పొందారు. ఈ పోటీలు మొన్న ముగిశాయి. మహిళల విభాగంలో చౌడమ్మ (శ్రీనివాస్ (కర్ణాటక) సింగిల్స్ టైటిల్ గెలుచుకుంది. చౌడమ్మ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పద్మలతా సేన్‌ను 16—21, 21—14, 21—19 స్కోర్‌తో వోడించింది. డబుల్స్ పోటీలో చౌడమ్మ, బి. ఎస్. మణి (కర్ణాటక), పి.సి. పద్మలతా సేన్, వి. వేటకుమారిలను (ఆం. ప్ర.) 21—15, 21—5 స్కోర్ తేడాతో వోడించి చాంపియన్‌షిప్ గెలుచుకొన్నారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో సురేష్ పొదార్, ఆర్. వి. జయలక్ష్మి (ఎ. పి.) కె. ఎస్. నరసింగరావు, పి. సి. పద్మలతా సేన్‌పై ఎ. పి. 24—22, 15—21, 21—13 స్కోర్‌తో విజయం సాధించారు.

పురుషుల డబుల్స్‌లో శ్యామ్‌ప్రసాద్, కె. ఎల్. నరసింహం (ఎ. పి.), కె. ఎస్. నరసింగరావు, సురేష్‌పొదర్‌పై 16—21, 22—20, 21—14 పాయింట్ల తేడాతో గెలుపొందారు. టెటరస్ సింగిల్స్ ఫైనల్స్‌లో ఎస్. జి. అన్నామలై (తమిళనాడు), ఎం. నటరాజన్‌ను [తమిళనాడు] 21—8, స్కోర్‌తో వోడించాడు.

ఈసారి జాతీయ టెన్నికాయిట్ పోటీలు కర్ణాటకలో

హైదరాబాదు, జూన్ 16: భారత టెన్నికాయిట్ సమాఖ్య సర్వసభ్య మండలి ఈ నెల 12 న ఇక్కడ సమావేశమైనది. ఈ సారి జరుగబోయే జాతీయ టెన్నికాయిట్ పోటీలను కర్ణాటకలో మే మాసంలో జరుపాలని నిర్ణయించింది. ప్రభుత్వ జాతీయ జూనియర్ (బాల, బాలికల) పోటీలు వచ్చే సంవత్సరం మార్చిలో పూనేలో నిర్వహించాలని కూడా నిర్ణయించింది. అయితే ఈ పోటీలలో పాల్గొనేవారు 16 ఏండ్లలోపువారై వుండాలి. మిని బాలుర, బాలికల పోటీలకు వయోపరిమితి 14 ఏండ్లు. ఉత్తర, దక్షిణ, మధ్య మండలంగా విభజించారు. జాతీయ పోటీలకు ముందుగా మండల పోటీలు నిర్వహిస్తారు. గుజరాత్, చండీగఢ్, కేరళ, హర్యానా రాష్ట్రాలకు మండలి కొత్తగా స్థానం కల్పించింది.

కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర పత్రికవార పత్రిక, బాలమిత్రమ వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

వూరు	జిల్లా
అచ్చంపేట	మహబూబ్‌నగర్
ఎల్లారెడ్డి	నిజామాబాద్

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య శాఖ

వేలము ప్రకటన

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలోని కనిగిరి దువ్వూరు రిజర్వాయరు నందలిచేపలను పట్టుకొను హక్కు అమ్మకమును 1386 వ ఫసలీకి అనగా 1976వ సం. జూలై నెల 1వ తేదీ నుంచి 1977వ సం. జూన్ నెల 30వ తేదీ వరకు వడుగుపాడు మత్స్యశాఖ యిన్స్పెక్టరువారిచే, వడుగుపాడు మత్స్యశాఖ యిన్స్పెక్టరు వారి కార్యాలయమునందు 1976వ సం. జూన్ నెల 25వ తేదీన (25.6.76) సాయంకాలము 2 గం.లకు బహిరంగముగా వేలము వేయబడును.

వేలం పాటకు సంబంధించిన వివరములు, షరతులు, వగైరా అంశములను నెల్లూరు మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారి కార్యాలయములో గాని లేక వడుగుపాడు మత్స్యశాఖ యిన్స్పెక్టరు వారి కార్యాలయములో గాని, కార్యాలయము పనిచేయు సమయమందెప్పుడైనను అడిగి తెలుసుకొనవచ్చును.

(సం.) యస్.యస్.డి. ఈశ్వరరాజు,
మత్స్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు. నెల్లూరు.

నెల్లూరు, 5.6.76.
DIPR No. 998/Advt/76

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అట్ జుడికేచర్, హైదరాబాద్

A. S. No. 244 of 1975

చింతలపాటి సూర్యనారాయణరాజు అపెలెంటు (డిఫెండెంట్)

versus

జాస్తి వెంకటసుబ్బారావు s/o వెంకట నరసయ్య, వ్యవసాయం, పెయ్యేరు, గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా.

రెస్పాండెంటు — ప్లెయింటిఫ్.

O.S.No:428/71 లో విజయవాడ సబ్ కోర్టు, జడ్జిమెంటు డిక్రీపై యీ కోర్టులో పై అప్పెలెంటుపై నెంబరు అప్పీలు దాఖలుచేసి యున్నాడనియు, కోర్టువారి తేదీ 10.3.76 ఉత్తర్వులమేరకు మీకు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసుద్వారా నోటీసు జారీ చేయుటకు ఆదేశము లివ్వబడినవనియు, కాబట్టి యీనోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా మీరు స్వయముగా లేక అడ్వకేటు ద్వారా హాజరు కానిచో యీ అప్పీలు మీ పరోక్షంలో విచారింపబడునని తెలుపడమైనది.

నెం.1—2—593/22 దోమల్‌గూడ, హైదరాబాద్—29. | ఎం. ఆదినారాయణ రాజు, అపెలెంటు అడ్వకేటు.

WANTED

Paper Money of India issued during British Rule & Prior. Please write stating details such as price desired denomination, year, condition of the note etc.

To : G. P. O., Box No. 222, Ahmedabad—380001.

వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, వళ్ళు బలహీనతలకు నిపుణులు మా ప్రధాన సిద్ధ వైద్యులు **ఆర్.వి. రాజన్‌గారు** (ఆర్. ఎం. పి. (ఇండి) (ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. తామర, బొల్లి, మచ్చలు, మేహమచ్చలు, నవామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ము వడిశం, బలహీనత, ధాతుబలహీనత. జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి. కన్‌సల్టింగ్ ఫీజు రు. 5లు. స్వయంగా కలుసుకోలేనివారు వి. పి. పి. ద్వారా, మందులు పొందవచ్చును.

సంప్రదించు వేళలు: ఉ: 8.00 నుండి 12.00 & సా. 2—00 నుండి 4—00 వరకు

ప్రతి నెల		
19	హైదరాబాద్	— తాజమహల్, అబిడ్ రోడ్.
20	విశాఖపట్నం	— హోటల్ పూటీ,
21	రాజమండ్రి	— శాంతి నివాస్, మెయిన్ రోడ్.
23	విజయవాడ	— మోడరన్‌కేఫ్, సామారంగం చాక్
24	గుంటూరు	— ఉడిపి శ్రీకృష్ణా భవన్, స్టేషన్ రోడ్
25	నెల్లూరు	— శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్
26	తిరుపతి	— హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్‌దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI - 624601. Tamilnadu.

కావలెను

సీ / నర్సులు మరియు ఆప్టిలరీ నర్సుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. రు. 2-50 పోస్టల్ ఆర్డరు జతపర్చి దరఖాస్తులను కాప్సర్ ఇన్‌స్టిట్యూట్, మద్రాసు-20 కి 26 జూన్ 1976 లోగా పంపండి.

వైద్యము

వైద్యులు ప్రభుత్వంగుర్తించిన H.L.M.S, H.M.B.S, H.M.D.S., B.M.D & R.M.P, లు పొందండి. వివరాలకు రు. 3 M.O చేయండి. జ్యోతి హాస్పిటల్, నత్తెనవల్లి—522403. గుంటూరు జిల్లా.

ప్రకటన

బందరుతాలూకా చిన్నాపురం వాస్తవ్యులు అగ్నిహోత్రం రంగాచార్యులు గారి కుమారుడు కృష్ణమాచార్యులు అమాయకుడగుటచే ప్రజలు మోసంచేసి అప్పులిచ్చినట్లు నోట్లు వ్రాయించుకొనుచున్నారు. కాన ఇందుమూలముగా తెలియచేయునది ఏమ కి అప్పు మొదర్ల పేర పెట్టి యున్నందున ఇక మీదట ఏ విధమైన అప్పులిచ్చిన వెళ్లనేరవు.

ఇట్లు, భార్య: సీతమ్మ.

జ్యోతిష్యము

లాబోపు 12 నెల అదృష్టం

కార్డుపై మీ పేరు, తండ్రి పేరు, పండు పేరు, సమారు వయస్సు, మీ అడ్రసుపంపితే వంశ తరతరాలుగా వచ్చిన కేరళ జ్యోతిషంతో వ్యాపారం, వృత్తి, ఉద్యోగ, ఆరోగ్యం, లాటరీ, ధన అదృష్ట వగైరాలు వారివారి వ్రాసి పి.పి. చేయబడును. రు. 2.40 ప్రసంచ విఖ్యాత ఎం. ఖాశిం, బి.ఎ., జ్యోతిష పండితులు, పొత్తూరుపేట, గుంటూరు—1 (ఎ.పి.)

జమ్మలమడుగు పంచాయితి

పంచాయితి సమితి కార్యాలయము, జమ్మలమడుగు తేది: 13.6.76

టెండరు నోటీసు

ఆర్. నెం. 1360, జి/76.

కడపజిల్లా జమ్మలమడుగు పంచాయితి సమితి ప్రాథమిక పాఠశాలకు మరియు ప్రాథమికోన్నత పాఠశాలకు కావలసిన ఫారములు, రిజిష్టర్లు కావలయును. కాన గవర్నమెంటు అధికారము పొందిన ఏజెంట్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 25—6—76 తేదీ సాయంత్రము 5 గంటల వరకు తీసుకొనబడును. పదరు టెండర్లు ఆ దినమే సాయంత్రము 5.00 గంటలకు పరిశీలించబడును. షెడ్యూలు వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు పొందవచ్చును. టెండర్లు అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని సర్వ అధికారములు మండల వికాశాధికారి గారికి కలవు.

(సం) శ్రీ వి. వెంకటలక్ష్మి
మండల వికాశాధికారి, జమ్మలమడుగు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 57/76 తేది 8-6-76

ఈ దిగువ పేర్కొన్న పనులకు చేర్చేరుగా సీలువేసిన టెండర్లను చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ రైల్వే, బెంగుళూరు—560 046 వారికి 9.7.76 మ. 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 3.30 గంటలకు తెరువబడును. ఇతర వివరములను టెండరు ఫారములలో చూడవచ్చును. వీనిని 9—7—76 మ. 12 గంటల వరకు విక్రయించెదరు.

గుంతకల్ — బెంగుళూరు సిటి — బ్రాడ్‌గేజిగా మార్చుట — అనంతపూర్ డివిజన్

క్ర.నెం.	పని వివరములు	పని మంజూరు అంచనా విలువ	టెండరు అమ్ము రుసుము	టెండరు అందుకొను తేది	పని పూర్తి చేయు కాలము
1.	కల్లూరు—గుత్తి మధ్య ఉద్దేశించిన కొత్త బ్రాడ్‌గేజి మార్గం నిర్మాణంలో సె. 900 వద్ద వెం. 3 కొత్త వంతెన 4 × 18.30 మీ. స్పాన్ బ్రాడ్‌గేజి గర్డర్ వంతెన నిర్మాణము	143213	8550		
2.	కల్లూరు—గుత్తి మధ్య ఉద్దేశించిన కొత్త బ్రాడ్‌గేజి మార్గం నిర్మాణంలో సె. 14332 వద్ద 2 × 12.20 మీ. స్పాన్ బ్రాడ్‌గేజి గర్డర్ వంతెన నెం. 34 ను కల్లూరు—రామరాజపల్లి మధ్య వంతెనల వంకకు అడ్డముగా నిర్మించుట (బావులు దింపి, పిండేషనులు మరియు సూపర్ స్ట్రక్చర్ నిర్మాణము).	63070	2077		
3.	కల్లూరు—గుత్తి మధ్య ఉద్దేశించిన కొత్త బ్రాడ్‌గేజి మార్గం నిర్మాణము సందర్భములో సె. 10.035 వద్ద 10 × 12.19 మీ. స్పాన్ బ్రాడ్ గేజి గర్డర్ వంతెన నెం. 27 ను కల్లూరు—రామరాజపల్లి మధ్య పుల్లట్ట వంకకు అడ్డంగా నిర్మించుట. (బావులు త్రవ్వి పిండేషనులు మరియు సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం.)	284630	7116		

టెండరు ఫారములు ఒకటికి ఖరీదు రు. 15 (పదిహేను రూపాయలు మాత్రం) స్వయంగా తీసుకొనేటట్లయితే రు. 10 (పది రూపాయలు మాత్రం) లకు డివిజనల్ ఫైనాన్షియర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, నెం. 18 మిల్లర్స్‌రోడ్, బెంగుళూరు—560 046 వారికి లేదా దక్షిణ రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకైనను వెళ్లాలి రసీదులు టెండరుఫారముల కొరకు అభ్యర్థనతో జతపరచి దాఖలు చేయవలెను.

జిల్లా అభివృద్ధి సంస్థ, కడప.

చిట్ టెండరు నోటీసు నెం. 4/76-77

కాంట్రాక్టు పద్ధతి: లంప్‌సమ్

సీలు వేసిన టెండర్లు జి. ఒ. నెం. 1077 పి. డబ్ల్యు. డి. తేది. 10.7.1967 ప్రకారం రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్లనద్దనుండి మరియు ప్రసిద్ధి కాంచిన కాంట్రాక్టర్లు సంస్థలనుండియు ఈ క్రింద కనపరచిన పనికిగాను కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నీటి పారుదలశాఖ, కడపజిల్లా అభివృద్ధిసంస్థ, కడప తరపున తేది: 1—7—76 న సాయంకాలం 4 గం. ల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజున సాయంకాలము గం. 4.30 ని. లకు తెరువబడును.

వరుస క్రమం	పనిపేరు	పనికిఅర్హులైనతరగతికి చెందిన కాంట్రాక్టర్లు	టెండరు తీసికొను తేది	టెండరు డాక్యుమెంట్లు లభ్యమగు తేది	దరఖాస్తులకు ఆఖరు తేది	టెండరు ధరావతు రుసుము	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	పని చేయవలసిన కాలము
1.	పులివెందుల తాలూకా అచ్చవెల్లిగ్రామము వద్ద మొరవ వంకకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుట.	I, II మరియు III	1.7.76	28.6.76	24.6.76	రు. 4950	రు. పై. 41.60	9 నెలలు

1. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ప్రభుత్వ ఖజానాలో చలాన రూపమున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. కడప పేర మీద "882 P.W. III O.R. Cash Remittance" అకౌంటునందు కట్టవలెను. ఈ సొమ్ము ఎటువంటి పరిస్థితులలో వాపసు ఇవ్వబడదు.
2. చీఫ్ ఇంజనీరు వారివద్ద రు. 50,000 డిపాజిట్టు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రము ఈ పనికిగాను కనపరచిన ధరావత్తులో 2/3 వంతు మాత్రము చెల్లించిన చాలును.
3. ఎగ్జిక్యూటివ

జూన్ 26 నుంచి నవశక ఆరంభ వారోత్సవం: కాంగ్రెసు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 16: జూన్ 26 వ తేదీనుంచి—సంవత్సరంక్రితం అత్యవసర పరిస్థితి ప్రకటించినరోజు నవశక ఆరంభ వారోత్సవాలు జరుపుకొనవలసిందని అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రదేశ్ స్థాయి నుంచి బ్లాక్‌స్థాయి వరకుగల కాంగ్రెసు సంఘాలకు, బ్రాంచ్‌యూనియన్ విభాగాలకు అఖిలభారత కాంగ్రెసు సంఘం కేంద్ర ప్రచార సంఘం పిలుపు ఇచ్చింది.

ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యశ్‌పాల్‌కపూర్ నిన్న జారీచేసిన సర్క్యులర్‌లో వారోత్సవ కార్యక్రమ వివరాలు ఉన్నాయి. ఈ వారోత్సవాలు జూన్ 26 న జాతీయ క్రమశిక్షణదినంతో ప్రారంభమై జులై 1 వ తేదీన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం దినం (సంవత్సరం శ్రీమతి గాంధి ఆ కార్యక్రమాన్ని ప్రకటించినరోజు)తో సమాప్తమవుతాయి.

వివిధవర్గాల ప్రజల, ప్రత్యేకించి పేద, బలహీన వర్గాలవారి సాంఘిక, ఆర్థిక జీవనంపై చెప్పుకోదగ్గ ప్రభావం చూపగలిగిన జాతీయ ప్రాముఖ్యం కలిగిన రెండు ముఖ్యమైన సంఘటనలు ఈ రెండు తేదీల మధ్య జరిగినందున ఈ వారోత్సవాలను జరపాలని మేము నిర్ణయించాము అని శ్రీ కపూర్ వివరించారు.

కార్యక్రమ వివరాలు: జూన్ 26 జాతీయ క్రమశిక్షణ దినం, జూన్ 27 జాతీయ దీక్షా దినం: జూన్ 28 అధికోత్పత్తి దినం. జూన్ 29 కుటుంబ నియంత్రణ దినం. జూన్ 30 గ్రామీణ పునరుజ్జీవన దినం. జులై 1 వ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం దినం.

శావలెను

మా పిక్చరులలో వివిధ రకముల పాత్రలతో నటించుటకు క్రొత్తనటులకు అవకాశము ఇవ్వబడును. వం. 20-29ల మధ్య వయస్సు గలిగి నటించగలవారు తమ ఫోటోలను 45పై. స్త్రీలు పురుషులు జతచేసి వెంటనే సంప్రదించగలరు. ఇంటర్వ్యూకి పిలువబడిన అభ్యర్థులు ఎవరి ఖర్చులు వారే భరించుకొనవలెను.

Producers, P. B. No. 387, Vijayawada-2.

ఫీల్డ్ ఫోర్సెస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ యూజమాన్య సంస్థ)
సెంట్రల్ స్టేట్ ఫారం,
(అల్వారాలు పేట, ఖమ్మం జిల్లా)
టెండరు నోటీసు
No. CSF/ASP/14-18/Civil/1976

టెండరు నోటీసు నం. CSF/ASP/1-18/Civil/76 కు పక్షికంగా సవరణలు, అల్వారావుపేట, సెంట్రల్ స్టేట్ ఫారం వద్ద 'ఏ' టైపు క్వార్టర్సు నిర్మించే పనికి టెండరులు స్వీకరించు గడువు తేది 30.6.1976 సా. 5 గంటల వరకు పొడిగించడమయినది. ఇతర నిబంధనలలో మార్పు లేదు.

డైరెక్టర్.

రంగరాయ మెడికల్ కాలేజి
కాకినాడ
(ఆంధ్రా యూనివర్సిటీకి అనుబంధము)

షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల అభ్యర్థులకు సీట్లు రిజర్వేషనుల విషయమై మా ప్రకటనను సవరిస్తూ యింద్రు మూలముగా తెలియజేయడమేమనగా 1976-77 విద్యా సంవత్సరము నకు 1 వ ఎం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశమునకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంతంనుండి దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులలో షెడ్యూలు కులములకు 9 సీట్లు, షెడ్యూలు తెగలకు 3 సీట్లు వంతున రిజర్వు చేయబడినవి. ప్రస్తావిత్తనలో తెలియపర్చిన అన్ని నిబంధనలను యీ అభ్యర్థులు కూడా సంతృప్తిపర్చవలెను. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ పాలక వర్గం నిర్ణయించిన నిబంధనలు మరియు పద్ధతికి లోబడి వారి పరిశీలన జరుగును.

ప్రిన్సిపాల్

కావలెను

హిందూ కాలేజీ హైస్కూలు, మచిలీపట్నం:
1. గ్రేడ్ I తెలుగు పండితుడు సంస్కృతం కూడా బోధించుటకు తగిన అర్హతలు కలిగిఉండవలెను.
2. గ్రేడ్ I హిందీ పండితుడు.
హిందూ కాలేజీ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు
1. సెకండరీ గ్రేడ్ ట్రయినింగ్ అయిన ఉపాధ్యాయులు — ఇద్దరు.
2. క్రాఫ్ట్ టీచరు (వీవింగ్)-ఒకరు.
పై ఉద్యోగములకు పూర్తి అర్హతలు గల అభ్యర్థులు తమ దరఖాస్తులను కరస్పాండెంటుగారికి 28-6-76 తేదీ లోగా పంపుకొనవలెను. దరఖాస్తు నకళ్లను కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారిగారికి కూడా పంపవలెను. దరఖాస్తుదారులు 30.6.76 ఉదయం గం. 8.30 వి. లకు తమ సర్టిఫికెట్లతో కాలేజి కమిటీ హాలులో జరుగు ఇంటర్వ్యూకు తమ సొంత ఖర్చుపై హాజరు కావలెను.

డి. మధుసూదన శాస్త్రి,
సెక్రెటరీ, & కరస్పాండెంట్.

ప్రకటన

నా క్లయింటు అయిన కొంకిమళ్ల వెంకటేశ్వరరావు, మిట్టపల్లి వెంకట సత్యనారాయణరావుగారలు వారులుగాఉండి విజయవాడ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో ఒ. ఎస్. 31/76 నెం. న విజయవాడ, పులిపాటి వారి వీధిలోగల బురాకుల పంజా తాలూకా వారి టెనెన్సీలోగల ఆస్తి భాగమును గురించి అనగా సదరు ప్లయింటు ప్లాను దాఖలా ఎ.ఇ.ఎస్. జి. భాగమును తగు పరిహారములు పొందు నిమిత్తము దావా దాఖలు చేసి ప్రతివాదులు అయిన వయ్యద్ ఇస్మాయిల్ వగయిరా ముజావరులు పైన పదరు భాగమును ఏ విధముగాను సబ్ లీజు వగైరా అన్యాక్రాంతములు జరుగకుండ 22.1.76వ తేదినవే ఇంజక్షన్ ఉత్తర్వులు పొందియుండిరి. సదరు దావా పెండింగ్‌గా ఉండి యున్నది. కాని సదరు ప్రతివాదులు కోర్టువారు జారీచేసిన ఇంజక్షను ఉత్తర్వులకు భిన్నముగా వ్యవహరించి నా క్లయింటులకు కష్టనష్టములు కలిగించవలెనని ప్రయత్నములలో నున్నట్లు తెలియవచ్చినది. ఎవరైనను సదరు ఇంజక్షను ఉత్తర్వులకు భిన్నముగా ఎ.ఇ.ఎస్.జి.భాగములో అనగాబిల్డింగ్‌లో ఆగ్నేయ దిశలో నున్న భాగములో ప్రవేశించే ఎడల నా క్లయింటులు జరుపబోవు దావాలో సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు అని అందరికీ ఇందు మూలముగా తెలియజేయడమైనది.

డి. ఆర్. ఎస్. పూర్ణచంద్రరావు,
తేది 14-6-1976 అడ్వొకేటు.



రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ అంజయ్య ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ కర్మాగారాన్ని సందర్శించారు. ఇ. సి. ఐ. ఎల్. మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. ఎస్. రావు కర్మాగారంలోని వివిధవిభాగాలను మంత్రికి చూపించారు.

పైరు వేసే ముందే వివిధ రకాల ప్రత్తికి మద్దతు ధరకై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 15: నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన ప్రత్తి జాతీయ సదస్సులో వివిధ విభాగాలు చేసిన సిఫార్సులను తీర్మానాలుగా ఆమోదించి, ప్రభుత్వానికి సమర్పించడానికి నిర్ణయం తీసుకోబడింది.

అన్ని రకాల కపాస్ (గింజలో ఉన్నప్రత్తి) మద్దతు ధరలను ప్రభుత్వం నిర్ణయించేవరకు తరుణానికి తగా ముందే ప్రకటించాలని అన్ని రైతులకు గిట్టుబాటుగా ఉండాలని ప్రత్తి సదస్సు మార్కెటింగ్ విభాగం సిఫార్సుచేసింది. కేశమంతటా ఏకరూపతే ప్రతిపక్షంలో జిన్నింగ్, ప్రెస్సింగ్, వివరాలను సేకరించి, ప్రచురించే అధికారపూర్వక ఏర్పాటు చేయాలని కూడా సిఫార్సు చేసింది. ప్రత్తి పంటకు సమీప భవిష్యత్తుకు సంబంధించిన సమగ్ర మైన సరయిన వివరాలు సేకరించేసంస్థను కేంద్ర ప్రభుత్వం వెంటనే నెలకొల్పాలని కూడా సిఫార్సు చేసింది.

ఏ రకాల ప్రత్తి చేయాలో ఏది మిగితి పోతుందో అనే బెదర రైతులకు లేకుండా చేయటానికి వివిధ రకాల పాగుపై నిర్బంధాలు విధించాలని, ప్రత్తి సదస్సు ఉత్పత్తి విభాగం సిఫార్సు చేసింది.

సాగు వ్యయం పరిమితం చెయ్యటానికి రైతులకు శిక్షణ ఇవ్వాలని కూడా సిఫార్సు చేసింది. జాతీయం చేయబడిన బ్యాంకులు, సహకార సంఘాలు సకాల ఋణాలు మంజూరు చేయాలని కూడా సిఫార్సు చేసింది. ఈసిఫార్సులను ఈ సదస్సు ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

పరిశీలక బృందం సిఫార్సు

పాడుగుపింజె, అతిపాడుగు పింజె ప్రత్తి తో పాటు యిప్పుడు దేశంలో మధ్యరకం పింజె ప్రత్తిని ఉత్పత్తి చేయవలసిన అవసరం ఎంతయినా వున్నదనీ జవుళి పరిశ్రమ అవసరాలను బట్టి వివిధ రకాల ప్రత్తిని పండించవలసి వుంటుందనీ ప్రత్తి జాతీయ సదస్సుకు చెందిన పరిశోధక బృందం సిఫార్సుచేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి సంఘం పక్షాన నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు సంబంధించిన ప్రత్తి పరిశోధన, పరిజ్ఞానం బృందం వారు చేసిన సిఫార్సులో అధికోత్పత్తి కాని ప్రత్తి సరిగా పండని ప్రాంతాలలో యితర రకాల ప్రత్తిని వేయాలని ప్రస్తుత అధికోత్పత్తి రకాల ప్రత్తి కోతకు రావటానికి దీర్ఘకాలం పడుతుంది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌లో స్వల్ప కాల పరి పంటల పలెనే స్వల్పకాలంలో పంపిణీ యిచ్చే కొత్త ప్రత్తి రకాలను తయారు చేయాలని యిటీవల కాలంలో దేశవాళి ప్రత్తి రకాలను నిర్లక్ష్యం చేయటం జరిగింది కాబట్టి యిప్పుడు హార్బీరియం, హార్టీసియం, పంటి రకాలను అభివృద్ధి చేయాలనీ కూడా పేర్కొన్నారు.

ప్రత్తి పంటకు అవసరమైన నీరు, ఎరువులు మొదలైన అంశాల విషయంలో సమగ్రమైన సమాచారాన్ని తయారుచేయాలని, పొడుగుపింజె ప్రత్తి, అతి పొడుగు పింజె ప్రత్తి రకాలలో ఎక్కువ దారం తీయటానికి వీలుండటం లేదన్న ఆరోపణ దృష్ట్యా యీ లోటును తొలగించటానికి కృషి చేయాలని యీ రకాల ప్రత్తిని జిన్నింగ్ చేయటంలో శిక్షణ యివ్వాలనీ యీ బృందం సిఫార్సు చేసింది.

ప్రత్తి సంఘం కార్యదర్శి శ్రీ ఇన్నయ్య ప్రతిపాదించిన ధర్మానలోనే పత్తి విక్రయంలో కాండీ పద్ధతి బదులు మెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు.

నేడు2వరోజుజరిగినజాతీయప్రత్తిసదస్సులో రైతుల సమస్యలపై చర్చజరిగినప్పుడు పలువురు వక్తలు, రైతులు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు ఎవరి కోరికలు వారు ప్రకటించి నెరవేరాలనడం కాక ఒక సమన్వయ పద్ధతిలో ప్రభుత్వం ఆ కోర్కెలను పరిశీలించి రైతుల ప్రయోజనాలు దెబ్బతిన కుండా చూడాలన్నారు. శ్రీ మందరం ఈ చర్చకు అధ్యక్షత వహించారు. ప్రత్తిసంఘం అధ్యక్షుడు శ్రీ రామారాయుడు స్వాగతం చెప్పారు. రైతు ఏ రకం ప్రత్తిని ఎప్పుడు ఎలా వేస్తేనష్టపోకుండా ఉంటాడోతెలుపడం, రైతుకు సకాలంలో ఋణాలు మొదలైనవి లభించేట్లు చేయడం, ఎరువులు మొదలైన వాటిలో కల్తీలకు మోసాలకు గురికాకుండా చేయడం, ప్రత్తి అమ్మిన తర్వాత జరిగే లావాదేవీలలోనేమి, వస్త్రం ధరలోనేమి నష్టే ఆదనపు లాభాలలో రైతుకు వాటా లభించేటట్లు చేయడం ముఖ్యావసరమని వక్తలు అన్నారు.

తొలుత శ్రీ సుందరం ప్రసంగిస్తూ, జవుళి మిల్లుల వారిని ఫలానా రకం వస్త్రం ఉత్పత్తి చేయాలని ఎవరూ ఆదేశించజాలరని మార్కెట్ డిమాండు బట్టి అతడు ఉత్పత్తి చేస్తాడని అన్నారు. రైతులు తమ ఆర్థిక సమస్యల మెదుల్కొనడానికి తగు ఆర్థికస్థోమతు కలుగజేయాలన్నారు.

శ్రీ హరిశ్చంద్రప్రసాద్ మాట్లాడుతూ, జవుళి మిల్లులు లాభాలు గడిస్తే యజమానులు చాలా లాభాలు పొందుతున్నారన్నది భ్రమ అని పేర్కొన్నారు.

తమ సంస్థకు ఒకసారి 70-80 లక్షల లాభం రాగా, 4 లక్షలు మాత్రమే షేర్ హోల్డర్లకు లభించిందని, 38 లక్షలు ఆదాయపు పన్ను కిందకు పోయిందని అన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజియల్ మేనేజరు శ్రీ పాల్మర్‌రాజ ప్రసంగిస్తూ, తమ బ్యాంకు వ్యవసాయరంగంలోనే 40 కోట్లు ఋణాలుగా పెట్టుబడి పెట్టిందనీ తమ మొత్తం పెట్టుబడులలో ఇది 3 వ వంతు అనీ చిన్న రైతులకు ఋణాలు ఇవ్వడం చాలా సుఖంగా ఉందనీ అన్నారు.

నిర్మలమైన సహకారరంగంతో వ్యవసాయదారుల సమస్యలు పరిష్కరించదగునని శ్రీ డి. ఎస్. రాఘవయ్య, తమిళనాడులో సత్యమంగళంలో పలె ఆంధ్రప్రదేశ్‌లో ఒక బ్యాంకు ఒక ప్రాంతంలో రైతులకు సమగ్రం అదునులో అందచేసే ఏర్పాటు ఉండాలని డా. ఎ. శంకరం, మిల్లర్లు, వ్యాపారులు గూడాయాజాలం లెక్కలు రైతులకు సప్లం కలుగజేస్తున్నాయనే నగ్న సత్యాన్ని ప్రభుత్వం గుర్తించాలని శ్రీ పాటిలి అప్పారావు తమ తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

జంపడ్వూర్, విజయవాడ నాటక సమాజాలకు బహుమతులు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

గుంటూరు, జూన్ 15 : చిలకలూరిపేటలో కళా సదస్సువారు నిర్వహించిన దేశస్థాయి నాటక, నాటికపోటీలలో జెంపడ్వూర్‌కు చెందిన చలన సమితివారి "ఇది నాటకంకాదు", విజయవాడ ర.న.న. సమాజ్యవారి "కనక పుష్యరాగం", విజయవాడ డాక్టర్ రాజారావ్ ఆర్ట్ మెమొరియల్‌వారి "మందువా లాగిరి" వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ ప్రదర్శనల బహుమతిని పొందాయి. జెంపడ్వూర్ సమితి వారి నాటకంలో విశేష పాత్రధారులందరూ ఒకే కుటుంబీకులై వుండడం.

హైదరాబాద్ ప్రోగ్రెసివ్ ఆర్ట్ థియేటర్స్‌వారి "పూరుమ్మడి ప్రతుకులు", నాటికలో ఉత్తమ ప్రదర్శన బహుమతి వందుకొన్నది.

నాటకాలలో మరికొన్ని ఉత్తమ (ప్రథమ స్థానం) బహుమతుల వివరం :

దర్శకుడు జి. యస్. ఆర్. మూర్తి (సిద్ధార్థం), రచయిత : ఆర్. వి. చలం (ఇది నాటకంకాదు), నటి శ్రీమతి ఆలపాటి లక్ష్మి (కనకపుష్యరాగం), నటుడు శ్రీ వంకాయల సత్యనారాయణమూర్తి (మనసున్న మనిషి), విలన్ శ్రీ భాషాప్రకాష్ (గాలివాన), హాస్యనటుడు ఆర్. వి. సరసింహారావు (మహా ప్రస్థానం)

ముగింపు సభకు (ప్రముఖ చలన చిత్ర దర్శకుడు శ్రీ ఎమ్. మల్లిఖార్జున రావు అధ్యక్షత వహించారు. పినినటి ప్రభ బహుమతులను అందజేశారు. కళా సదస్సు అధ్యక్షుడు శ్రీ కందిమళ్ల నారాయణమూర్తి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సి. ఆర్. మోహన్ నివేదిక చదివారు.

రాష్ట్ర ఫిలింఫాన్స్ సంఘం గుంటూరుశాఖ నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ సంఘం గుంటూరు శాఖ నెలకొల్పబడింది. క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షుడు శ్రీ మద్ది వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీమతి ఎమ్. హెచ్. మాయమ్మ, శ్రీ కె. సాలమన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. మర్రు, సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎస్. కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్. రమణకుమారి, కోశాధికారి శ్రీ ఎస్. జగన్నాథరావు, గౌరవ సలహాదారు డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు.

కృష్ణమీనన్ చేతి కర్ర రు. 2 వేలకు వేలం

న్యూఢిల్లీ, జూన్ 16: స్వర్గీయ వి. కె. కృష్ణమీనన్ స్వంత వస్తువులు కొన్నింటిని వేలం వేయగా అందులో ఆయన ఉపయోగించిన దంతపు చేతికర్రకు రు. 2,150 వచ్చింది.

శ్రీ కృష్ణమీనన్ తమకు చెందిన అనేక వస్తువులను దేశానికి అర్పించారు. వాటిని భద్రపరుచు వేలం వేస్తున్నారు. వాటిలో కార్లు, ఇంటి, ఆఫీసు, పర్నిచరు, ఏర్‌కండిషనర్లు మొదలైన అనేక వస్తువులు ఉన్నాయి.

నిన్న మొదటి విడతగా కొన్ని వస్తువులను వేలం వేయగా రూ. 50 వేలు వచ్చింది.

మహబూబ్‌నగర్ గుమాస్తా సంఘం

మహబూబ్‌నగర్, జూన్ 16: స్థానిక గుమాస్తా సంఘం వార్షిక సమావేశం ఆంధ్రప్రదేశ్ దుకాణపు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వాసుదేవ్ అధ్యక్షతన ఈ నెల 12 న ఇక్కడ జరిగింది. ఈ దిగువవారు కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. అధ్యక్షుడు: శ్రీ కాళ్ల చిన్నయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ వాడిటి బుగ్గన్న, కార్యదర్శి: శ్రీ గుర్రంపల్లి పెద్ద బసప్ప, ఉపకార్యదర్శి: శ్రీ బజారు భీమయ్య యాదవ్, వ్యవస్థాపక కార్యదర్శి: శ్రీ కె. లింగం, కోశాధికారి: శ్రీ కప్ప పెద్ద చిన్నయ్య, మరో 15 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

అర్థిక కార్యక్రమం: అధికారుల వైఖరిపై గుంటూరు కాంగ్రెస్ వాదుల ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు. జూన్16: గుంటూరు పట్టణ కాంగ్రెసు అధ్యర్యాన ఇటీవల జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రసంగించారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరుపుతున్న అధికారులు కాంగ్రెస్ వాదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని దుర్భరం వర్గాలకు పూర్తి న్యాయాన్ని చేకూర్చవలసిన అవసరం గురించి తాను ముఖ్యమంత్రితో మాట్లాడగలనని ఆయన కార్యకర్తలకు హామీ యిచ్చారు.

కాంగ్రెస్‌వాదులు నీతి, నిజాయితీ, నిస్వార్థబుద్ధితో సేవ చేయాలని ఆయన ఉద్బోధించారు. శ్రీ పుతుంబాక శ్రీరాములు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఉన్నవ చిరిపయ్య, భవనం వెంకటరామిరెడ్డి, వన్నవనేని వెంకటరావు, ప్రభృతులు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమం అమలులో అధికారుల ఆలక్ష్యం వైఖరిని, కొందరు శాసన సభ్యుల అనాసక్తి ధోరణిని గర్హించారు.

ఆదోని స్టేటుబాంకు సిబ్బంది నివాస గృహముల ప్రారంభోత్సవం

ఆదోని, జూన్ 15: హైదరాబాదుసర్కిలు స్టేటుబాంకు మేనేజరు శ్రీ జె. యం. రామచంద్రన్ ఆదోనిలో స్టేటు బాంకు ఉద్యోగుల నివాస గృహములకు ఆదివారంనాడు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. బాంకు సిబ్బందికి రు. 28000 చొప్పున 30 ఇండ్లు నిర్మాణమైనవి.

స్థానిక స్టేటు బాంక్ ఏజెంటు శ్రీ కె. యస్. వి. కృష్ణకుమారి ముఖ్య అతిథికి స్వాగతము చెప్పారు. స్టేటు బాంకు ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సొసైటి కార్యదర్శి శ్రీ కె. తిమ్మప్ప నివేదికను చదివారు.

నివాస గృహములకు ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ జె. యం. రామచంద్రన్ బాంకు సిబ్బంది కష్టపడి పనిచేస్తూ బాంకింగ్ వ్యాపారాన్ని వృద్ధిచేస్తూ, 20 అంశాల అమలుకు తోడ్పడాలి. ఆంధ్ర ప్రాంతంలో గ్రామీణ అభివృద్ధికిగాను రు. 150 కోట్లు అప్పు స్టేటుబాంకు మంజూరు చేసిందని అన్నారు. శ్రీ జి. సిద్ధప్ప సందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

మైసూరుజట్టు ఫైనల్స్ చేరిక

ఆదోని, జూన్ 15: స్థానిక మునిసిపల్ హైస్కూలు వెబ్‌దానమున జరుగుచున్న సంజీవయ్య స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటులో గత ఆదివారంనాడు మైసూరు జట్టు, ఆదోని రాయలసీమ మిల్లు జట్టును 3—1 గోలులతో ఓడించి ఫైనల్సు చెరినారు. హైదరాబాదు జట్ల మధ్య బుధవారం జరుగుచుంది.

ఊరవకొండలో బసప్ప పాదయాత్ర

ఊరవకొండ, జూన్ 15: స్థానిక శాసన సభ్యుడు శ్రీ బి. బసప్ప ఆధ్వర్యాన, అనంతపురం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చందా వెంకటస్వామి, యువజనకాంగ్రెస్ కార్యకర్తలు ఈ నెల 10 న పాదయాత్ర జరిపారు. మొత్తం 20 మంది ఈయాత్రలో పాల్గొన్నారు. అనుమాపురంలో శ్రీ రామా భీమప్ప నీరికి అఖండ స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ రామ భీమప్ప అధ్యక్షత వహించారు. గ్రామ ప్రజలు తమకు ఇచ్చిన అపూర్వ స్వాగతమునకు శ్రీ చందా వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియోజక వర్గంలో ఒక కోటి రూపాయల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనబడబోతున్నాయి. ఈ కార్యక్రమాలకు కృషిచేసిన శ్రీ బసప్పను శ్రీ స్వామి కొనియాడారు. (ప్రధాన 20 అంశాల కార్యక్రమం, సంజయ్‌గాంధి నాలుగు సూత్రాల పథకం అమలు జరుగటానికి ప్రజలు, ప్రభుత్వాధికారులు కృషిచేయాలని ఆయన కోరారు.

హరిజనులకు కేటాయించిన స్థలములో నిర్మించిన ఇండ్లకు ఆయన ప్రారంభోత్సవం చేసి దానికి 'వెంగళరావు నగర్'గా నామకరణం చేశారు. శ్రీయుతులు ఆర్. బసన్న, కరూరు ఎర్రప్ప, పి. వెంకటేశ్వర్లు, పి. భీమన్న, బి. మునుస్వామి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సుఖ దాంపత్య జీవితం పొందండి
భారత ప్రఖ్యాత డా. రాయ్
(Govt. Regd. of Hyd. Bombay & Bhopal)
సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.
లక్షణమ్ము, శీఘ్రస్కలనము, మధ్యాధురుల నపుంసకత్వము, హస్త ప్రయోగము వలన వరముల బలహీనత, కోల్పోయిన యౌవన జీవితము పొందండి.
సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రా. 9.30గం.వరకు.
రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెయింట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ వద్ద,
సికింద్రాబాద్. — ఫోన్: 72184

వేలంపకటన
"ఎక్సైజు శాఖకు చెందిన పాత "చెవర్‌లెట్" A.P.T.2328 నెంబరు గల వ్యాను, 29-6-76 వ తేదీన, శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యములో, కలెక్టరు గారి కార్యాలయము, చిలకలపూడిలో, బహిరంగముగా వేలము వేయబడును. వివరములకు, కృష్ణాజిల్లా ఎక్సైజు సూపరింటెండెంట్, చిలకలపూడి"వారి కార్యాలయములో పొందవచ్చును.
(సం.) యస్. సంతానం,
కలెక్టరు, కృష్ణాజిల్లా.

పబ్లిక్ నోటీసు
శ్రీ అణ్ణాముత్తైపురం, మద్రాసు—28 పస్టు మెయిన్ రోడ్ నెం 7వ ఇంటిలో నివసించు శ్రీ ఏ. శంకరరెడ్డి నా క్లయింటు అయి ఉండి
"చరణదాసి" మరియు
"మాదర్‌కుల మాణిక్యం"
అను చలన చిత్రములనెగటివ్ హక్కులకు ప్రపంచవ్యాప్తంగా తానే స్వంతదారుడై ఉంటూ ఉన్నారు. వీటిపై శ్రీ ఎం.వి.ఎళ్వనాథన్ కృతిమ హక్కులను పొందినట్లు ప్రయత్నించుకున్నట్లు తెలిసింది. ఈ రెండు చిత్రములపై అతనికెట్టి హక్కులు లేవనిన్నీ, అతనిద్వారా వ్యవహరించువారు లేదా ఈ చిత్రములపై అతని ద్వారా లేక అతని సలహ హక్కులు పొందజూసినయెడల అది వారి స్వంత బాధ్యత అయి ఉన్నది.
పి. ఎస్. సూరన,
అడ్వొకేట్.



నిర్యాణము
మా ప్రియతమ కు
శ్రీ గొర్రెపాటి విజయకుమార్, B.Com.
12.6.1976 తేదీన పోలవరం, పట్టిసీమ, వీరభద్రస్వామి వారి దేవాలయంవద్ద గోదావరిలో దైవసన్నిధ్యం చెందియున్నాడు.
ది. 21-6-76 (సోమవారం) విజయవాడ, హనుమాన్‌పేట, మాన్యగృహమందు పెద్ద కర్మ జరుగును.
జననం 21.6.1951.
మరణం: 12.6.1976.

గొర్రెపాటి రాఘవయ్య (తాత)
" సర్వతమ్మ (నాయనమ్మ)
" వెంకటేశ్వరరావు (తండ్రి)
" ఈశ్వరమ్మ (తల్లి)
" వెంకటకృష్ణారావు (పినతండ్రి)
" కనకదుర్గాంబ (పినతల్లి)
బూరుగపల్లి భుజంగరావు (మామ)
" సరోజినీదేవి (అత్త) (ఉండ్రాజవరం)
భవాని— భార్య.
హరిత— కుమార్తె.
సోదరులు
దివాకర్— శాంతి (వదిన)
త్రివిక్రమరావు— రేణ (మరదలు)
బాలాజి.
చెల్లెండ్రు
మజాత—వెంకటనారాయణ (బావ)
త్రిపురసుందరి, పద్మావతి

టెక్స్‌మో
మోటార్ • పంపు సెట్లు
మోనోబ్లాక్ సెట్లు
TEXMO

టెక్స్‌మో ఇండస్ట్రీస్
బ్లూసాంబరా యిల్స్‌పోస్టు • కోయంబత్తూరు 641028
పార్కులోడ్, విజయవాడ—520001. ⊛ 4.3.129, హిల్ స్ట్రీట్, సికింద్రాబాద్—500003.
VSK.71.753.Tel.

రంగుజాతులవాణ్ణి ఒకణ్ణి చంపితే!

లండన్, జూన్ 16: రంగు జాతుడు ఒకణ్ణి చంపితే బ్రిటన్ నుండి పది లక్షల మంది రంగు జాతులవాళ్ళు పారిపోతారు. బ్రిటన్‌లో స్థిరపడ్డ 1750000 మంది రంగు జాతుల వాళ్ళను వెళ్ళ గొట్టడానికి బ్రిటన్‌లోని నేషనల్ పార్టీ అధ్యక్షుడు కింగ్ స్లీ రీడ్ తన అనుచరులకు సూచించిన వ్యూహం లుంది. ఈ విషయాన్ని అబ్జర్వర్ పత్రిక నిన్న ప్రకటించింది. ఒక సిక్కు విద్యార్థి లండన్‌లో హత్య చేయబడిన ఉదంతంపై ఆయన ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీ రీడ్ నాయకత్వాన గల నేషనల్‌పార్టీని గురించి దర్యాప్తు చేయాలనీ, పార్టీ నాయకుణ్ణి ప్రాసిక్యూట్ చేయాలనీ ఆసియా కార్యాచరణ సంఘం కోరింది.

ప్రజావసర వస్తువుల పంపిణీ యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు అప్పగింత

హైదరాబాదు, జూన్ 16 : ప్రజావసర వస్తువులను చౌక ధరలకు పంపిణీ చేసే బాధ్యతను జంట నగరాలలో 300 మంది యువజన కాంగ్రెస్ కార్య కర్తలు స్వీకరించ బోతున్నారు.

జాతీయ పారిశ్రామికుల సంస్థ వీరిని ఎన్నిక చేసి కమిషన్ పద్ధతిని వీటిని పంపిణీ చేసే బాధ్యతను వారికి అప్పగిస్తుంది. ఢిల్లీ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఉత్పత్తి చేసే సరుకులను ఈ కార్యకర్తలు ముఖ్యంగా పంపిణీ చేస్తారు. జాతీయ పారిశ్రామికుల సంస్థ రాష్ట్ర విభాగం కన్వీనరు శ్రీ ఎం. కొండా రెడ్డి ఈ విషయం పత్రికలవారికి తెలియచేశారు.

రాష్ట్ర విభాగానికి భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అంబికా సోనీ వచ్చే నెల మధ్యలో ప్రారంభంచేస్తారు ఆ తరువాత ఈ పంపిణీ ప్రారంభం కాగలదని ఆయన అన్నారు

జాతీయ పారిశ్రామికుల సంస్థను యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా సేవ చేస్తూ జీవనోపాధి సంపాదించుకునేందుకు గాను ఇది ఏర్పాటైంది. మెల్లగా దీని కార్యకలాపాలు రాష్ట్రంలో ఇతర పట్టణాలకు కూడా విస్తరిస్తారు.

అధికార భాషా సంఘం పర్యటన

హైదరాబాద్, జూన్ 16: అధికారభాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వానిలాల్ గోపాల కృష్ణయ్య, సభ్యులు డా. దాశరథి, శ్రీ ఎన్.టి.ఎ. వి. కూర్మాచార్యులు,

గంటల పంచాంగం

శ్రీ వల నామ సం. జ్యేష్ఠ బహుళ షష్ఠి
1976 వ సం. జూన్ 17 గురువారం
బహుళ షష్ఠి తె. 4—12 ధనిష్ఠ
వ. 11—36 వర్జ్యం పా. 7—20 ం
9—03 కు.
1976 వ సం. జూన్ 18 శుక్రవారం
బహుళ సప్తమి (పూర్తి) శతభిషం
వ. 1—22 వర్జ్యం రా. 8—24 ం
10—10 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొసరించిన
సరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మ పథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ వల నామ సం. జ్యేష్ఠ బహుళ షష్ఠి
గురువారం

ప్రత్తి పరిశ్రమ

ఒకప్పుడు కొన్ని వందల కోట్ల రూపాయల విలువగల ప్రత్తిని విదేశాల నుండి దిగుమతి చేసుకుంటూ వున్న భారతదేశం ఇప్పుడు దాదాపు స్వయం సమృద్ధమవడమే గాక కొన్ని కోట్ల రూపాయల ప్రత్తిని ఇతర దేశాలకు నిగుమతి చేయగల స్థితికి కూడా చేరుకోగలిగిందంటే ప్రత్తి పరిశ్రమలో ఎంతో పురోభివృద్ధి సాధించబడిందని చెప్పవచ్చు. రైతుల చొరవకు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా తోడై, ఇప్పుడు అనేక ప్రాంతాలలో నాణ్యమైన ప్రత్తి విస్తారంగా పండించబడుతూ వుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇది ఇటీవల ప్రధాన వాణిజ్య పంటలలో ఒకటిగా తయారై దాదాపు 4 వేల లక్షల హెక్టార్‌లలో దేశవాళీయే గాకుండా వీం. సి. యు. టి. ఎస్. వరలక్ష్మి వంటి మేలు రకాల ప్రత్తికూడా పండించబడుతున్న విషయం తెలిసిందే. ఈ పంటకు అనుబంధంగా అనేక జిన్నింగ్ మిల్లులు, ప్రెస్సింగ్ మిల్లులు వెలసి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూండటం కూడా జరుగుతోంది.

ప్రత్తి పరిశ్రమ ఇంతగా వృద్ధి అయి ప్రభుత్వానికి ఎంతో విదేశీ ద్రవ్యాన్ని ఆదా చేసి పెడుతున్నప్పటికీ ప్రత్తి పండించే రైతుకు మాత్రం ఈ పంట ఇంకా ఒక సమస్యగానే మిగిలి వుంది. 1974-75 లో ఎదుర్కొనవలసి వచ్చినంతటి సంక్షోభం ఇప్పుడు లేకపోవచ్చు గాని ఈ పంటకు ఇంకా ఒక పద్ధతి క్రమం పోమీ ఏమీ లేకపోవడంచేత తీరా కష్టపడి పండించిన తర్వాత పరిస్థితి ఏమవుతుందోనన్న భయం రైతాంగాన్ని వెంటాడుతూనే వున్నది అంటే అతిశయోక్తికాదు. ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ అధ్యర్యాన మొన్న గుంటూరులో రెండు రోజులపాటు జరిగిన అఖిలభారత సదస్సులో చర్చల ధోరణి గమనిస్తే ప్రత్తి రైతుల పరిస్థితి ఏమిటో కొంత అర్థం అవుతుంది. రైతు పండించే ప్రత్తికి సరైన విక్రయ సౌకర్యాలు లేవని, దానికి తోడు గిట్టుబాటు అయిన ధర లభించక నిస్సహాకు గురికావలసి వస్తున్నదని, పలువురు తమ ప్రసంగాలలో స్పష్టంచేయడం జరిగింది. లోగడ ప్రత్తికి మంచి గిరాకీ వుండి, ధర కూడా గిట్టుబాటైన దవడంచేత రైతుకు చింతో ప్రోత్సాహం లభించి పంట విస్తీర్ణం బాగా పెరగడానికి దోహదమైంది. ఇప్పుడు ఎరువుల ధరలు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరగడమే గాక, కూలీ రేట్లు, ఇతర వ్యవసాయ ఖర్చులు కూడా ఇబ్బడి ముబ్బడి అయినాయి. అటువంటప్పుడు కేవలం మార్కెట్‌లో హెచ్చు తగ్గులకు గురి అయ్యే ధరలపై ఆధారపడి పండించడం రైతుకు సాధ్యం కాకపోవచ్చు. అందుకే ప్రత్తి రైతుకు కావలసిన ఇతర సదుపాయాలను సమకూర్చడంతోపాటు, వ్యవసాయ ఖర్చులు వగైరాలను దృష్టిలో పెట్టుకుని గిట్టుబాటుగా వుండే కనీస ధర నిర్ణయించాలని, పైరువేసే ముందుగానే ఆయా రకాల ప్రత్తికి నిర్ణయించిన ధరలు ప్రకటించాలని గుంటూరు సదస్సులో సిఫార్సు చేయడం జరిగింది. ఇప్పుడు కొన్ని ప్రధాన ఆహార వాణిజ్య పంటలకు మద్దతు ధరలు నిర్ణయించే పద్ధతి అమలులో ఉన్నప్పుడు వస్త్ర పరిశ్రమకు ప్రాణాధారమైన ప్రత్తి విషయంలో కూడా అటువంటి ఏర్పాటు ను అనుసరించాలని కోరడంలో ఆక్షేపణ ఏమీలేదు. ఇతర సదుపాయాల సంగతి ఏమయినా కనీసం పంటను అమ్ముకోవడ వీలు, ఆ పంటకు కనీసమైన గిట్టుబాటు ధర వుంటే రైతుకు అదే పదివేలు.

ఇప్పుడు మన రాష్ట్రంలో ప్రత్తి పంట విస్తీర్ణాన్ని ఇంకా పెంచి, నాగార్జునసాగర్ ప్రాంతంలో కూడా 3 వేల లక్షల ఎకరాలలో ఈ పంట వేయాలని, వరి పండే పొలాలలో రెండవ పంటగా దీనిని ప్రోత్సహించాలని ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో రైతుల సమస్యలను వారి ఇబ్బందులను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషిచేయడం ఎంతయినా అవసరం. ఈ సందర్భంగా గుంటూరు సదస్సు ఒక్క మద్దతు ధర గురించే గాక ప్రత్తి పంటకు సంబంధించినా అనేక విషయాలపై చేసిన సూచనలు ప్రభుత్వం శ్రద్ధగా గమనించతగిన వనడంలో సందేహం లేదు.

కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాద్, జూన్ 15: శ్రీ కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక' కార్యాలయానికి ఇవాళ అందిన మరికొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:—

విజయవాడలో

ప్రారంభ నిల్వ	రు. 10,464.94
శ్రీయుతులు బి. వెంకయ్య చౌదరి, పేడుగూరాళ్ల	10.00
జి. నారపరెడ్డి, మదరాసు—24	11.00
చన్నా నరసింహం అండ్ బ్రదర్స్, చీరాల	11.00
శ్రీమతి యార్లగడ్డ జానకమ్మ, జాంపాలెం	10.00
మంధా సీతారామమూర్తి, కళ్లేపల్లిడేరు	10.00
మొత్తం	10,516.94

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, జూన్ 16:—

వెండి కిలో
—కొనుగోలు ధర రు. 1315—00
అమ్మకపు ధర 1340—00
„ 10 గ్రాములు ధర 14—00
బంగారం తులం
కొనుగోలు ధర రు. 590—00
అమ్మకపు ధర రు. 595—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, జూన్ 16: ఈరోజు కొనివేసిన ధరలు ఇట్లా వున్నాయి:
స్టాండర్డ్ బంగారం (రెడీ) రూ. 522—00
వెండి (రెడీ) రూ. 1346—00
కలకత్తా—వెండి (రెడీ) రూ. 1335—00

బొంబాయి నూనెగింజల మార్కెట్

ఆముదపు గింజలు— జూలై 207—62
„ సెప్టెంబర్ —
ఆవిత గింజలు— జూలై రూ. 237—00
„ సెప్టెంబర్ —
మిరియం (జూలై) — 1865—00

మదనపల్లె మిషన్ వైద్యశాల



డాక్టర్ చాంబర్లేన్ అనే ఒక అమెరికా మిషనరీ 1863 లో తన ఇంటి వసారాలో ఒకవైద్యశాలని ప్రారంభించాడు. 1869 లో ఆయన ఈ వైద్యశాలని ప్రస్తుతం రాజకుమారి అమృతకౌర్ వైద్యశాల ఉండే భవనంలోకి మార్చాడు.

1911 లో చిత్తూరు జిల్లా ఏర్పడక ముందు ఇది కడప మండలంలో ఉండేది. అప్పటి కడప కలెక్టరు 16,000 రూపాయల నిధిని ఏర్పాటు చేసి మదనపల్లె వైద్యశాలని ప్రభుత్వ నిర్వహణ కిందికి

కె. ఎస్. ఎస్. శేషన్

మార్చాడు. దీనిని డా. వార్డ్ అనే మిలిటరీ డాక్టరు ఒకాయన పాతిక సంవత్సరాల పాటు నడిపాడు. డా. చేంబర్లేన్ అడవారి శాఖ స్థాపన కోసం ప్రయత్నాలు చేసి, 1894 లో మధుర నుంచి కుమారి రాజమాణిక్యం అనే ఆమెని మదరాసు వైద్యకళాశాలకి పంపాడు. ఈమె 1894 పట్టా పుచ్చుకుని మదనపల్లె ఆసుపత్రిలో చేరింది. ఈమె డా. జ్ఞానామణి అనే మరొక రాణిపేట వైద్యుడిని వివాహం చేసుకుని, ఆయనని మదనపల్లెకి తెప్పించింది. డా. రాజమాణిక్యం 1904 లో ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు సేవ చేస్తూ అకాలమరణానికి గురి అయింది.

మదరాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతానికి ఆమె బహుశ మొదటి ఆడ డాక్టరు అయి ఉంటుంది.

1912 లో మదనపల్లెలో అమెరికాలోని ఒక మహిళా సంఘంవారు ఇచ్చిన విరాళాలతో "మేరిలాట్ లైబన్" అనే పేర ఒక ఆసుపత్రి వెలిసింది. ఈ ఆసుపత్రికి మన దేశంలో దాదాపు 42 సంవత్సరాలు సేవ చేసిన డా. హార్టు అనే ఆమె వైద్యురాలుగా వచ్చింది. నర్సింగ్ సూపరింటెండెంట్‌గా జోసెఫిన్ ఎంకిల్ అనే ఆమె అపారమయిన కృషి చేసింది. వీరు ఇద్దరూ మన దేశంలో సుప్రసిద్ధులయిన వ్యక్తులుగా గుర్తింపబడ్డారు.

ప్రస్తుతం ఇక్కడ డా. వెండస్ ఆర్థి పని చేస్తున్నారు.

ఆడవారికి, పిల్లలకి పరిమితమయిన ఈ ఆసుపత్రి 1950 లో అందరికి సేవచేసే జనరల్ ఆసుపత్రిగా మారిపోయింది. ఇందులో మొదటి "మేల్ నర్స్"గా పని చేసిన శిఖామణి కెనడాలో నర్సింగ్ శిక్షణ పొంది వచ్చిన వ్యక్తి.

అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 1962 లో సుమారు ముప్పయి పడకలతో నిర్మింపబడిన మగవారివార్డుకి ప్రారంభోత్సవం జరిపారు.

ఇప్పుడు ఇందులో 220 పడకలు ఉన్నాయి. 200 మంది అవుట్ పేషెంటులకి సౌకర్యాలు ఉన్నాయి. అధునాతన సౌకర్యాలన్నీ ఇందులో ఉన్నాయి. ఇక్కడ నర్సింగ్ పాఠశాలలో తరిఫీదు పొందటానికి అనేక రాష్ట్రాల నుంచి విద్యార్థినులు వస్తారు. ఎం. ఎల్. ఎత్. ఆసుపత్రి ఆవరణ పచ్చిక బయళ్లతో, పూల మొక్కలతో చూడటానికి కూడా అందంగా ఉంటుంది.

ప్రధాన శ్రీమతి ఇందిరాగాంధీకి టిబిలిసి విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చినప్పటి దృశ్యం.

రైతులకు సలహాలు

సాధారణంగా కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఖరీఫ్ పరిస్థితులు, అధిక దిగుబడి వరి రకాలకు భారమైన భూములో అయితే హెక్టారుకు నూరు కేజీల నత్రజని, అరవై కేజీల భాస్వరం చొప్పున తేలిక భూములో అయితే నూరు కేజీల నత్రజని, నలభైమీద కేజీల భాస్వరం చొప్పున వాడాలి. పొటాష్‌ను భూసార పరీక్షను బట్టి వాడాలి. వర్షాధారంగా వేసేజొన్న, సజ్జ పైర్లకు, అధిక దిగుబడి రకాలకు కర్నూలు జిల్లాలో హెక్టారుకు ముప్పై కేజీల నత్రజని, ముప్పై కేజీల భాస్వరం చొప్పున, అనంతపురంలో అరవై కేజీల నత్రజని, ముప్పై కేజీల భాస్వరం, ముప్పై కేజీల పొటాష్ చొప్పున వాడాలి. ఈ రెండు జిల్లాలలోను అపరాల పైర్లకు హెక్టారుకు పది కేజీల నత్రజని, ముప్పై కేజీల భాస్వరం చొప్పున, వేరుశనగ పైరుకి పది కేజీల నత్రజని, ముప్పై కేజీల భాస్వరం ముప్పై కేజీల పొటాష్ చొప్పున వాడాలి.

పట్టణ ప్రాంతాలలో కూరగాయలు సంపాదించటానికి గాను కూరగాయ విత్తనాల చిరుసంచులను యాభై శాతం సబ్సిడీమీద పట్టణ ప్రాంతాలలోని పెరటి తోటలను పెంచేవారికి సరఫరా చేయటానికి ఒకపథకం ఇప్పుడు అమలులో వుంది. ఈ పథకం ప్రకారం ఒక్కొక్క చిరుసంచులలోనూ మొత్తం పదిహేను రూపాయల విలువచేసే కూరగాయ విత్తనాలు, పండ్ల మొక్కలు సస్యరక్షణ మందులు రసాయనిక ఎరువులను వుంచి వీటిని యాభైశాతం సబ్సిడీమీద అంటే ఏడున్నర రూపాయలకే సరఫరా చేయటం జరుగుతుంది. ఈ పథకం ప్రకారం హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలలో మొత్తం పదిహేను వందల యాభై, కర్నూలు తిరుపతి, వరంగల్ పట్టణాలలో ఒక్కొక్క పట్టణంలోనూ నూరాడువందల యాభై చొప్పున ఈ చిరుసంచులు సరఫరా చేయబడుతాయి. కాబట్టి ఆయా పట్టణ ప్రాంతపు పెరటితోటలను పెంచేవారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

వరిమొక్క జొన్న పైర్లకు భూసార పరీక్షను బట్టి అవసరమైన మోతాదులో జింక్‌సల్ఫేట్‌ను భరామిని తయారు చేసేటప్పుడే వేయాలి.

రసాయనిక ఎరువుల ధరలలో ఏర్పడేమార్పులను అనుసరించి వీటిని కొనుగోలు చేసుకోవాలి. పైర్లకు వీటిని తగినంత మోతాదులోనే వాడాలి. (వ. వ. శా.)

మాడూరి సమస్య

రాచూరు కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

కరెంటు మా గ్రామానికి ఒక ఫర్లాంగు దూరంలో ఉంది. మా గ్రామానికి వచ్చే శక్తి లేదు.

ఎ. విజయబాబు, కేర్. ఎ. గురువారి గారు, రాచూరు, పల్లెకోన పోస్టు, రేపల్లె తాలూకా, (గుంటూరు)

చంద్రాల సమస్య

సుమారు 4000 మంది ఉన్న మా వూరిలో గ్రంథాలయం లేదు.

ఎన్. జ్యోతికుమార్, కేర్ ఎన్. రామశేషయ్య, చంద్రాల పోస్టు, గుడివాడ తాలూకా, (కృష్ణా)

దూగానపుట్టుగ సమస్య

రక్షిత నీటి పథకం వేసి ఎన్నోసంవత్సరాలయింది. కాని మావూరిలో కొళాయి ద్వారా తాగేనీరు లేదు.

బంజు మోహన్, ఢిల్లీ, కేర్ బి. చంద్రశేఖరం, దూగానపుట్టుగ, గోనపపుట్టుగ పోస్టు, వయా మాణిక్యపురం, (శ్రీకాకుళం)

న్యూఢిల్లీ, జూన్ 16: హర్యానా వృద్ధ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ (90) నేటి ఉదయం యిక్కడ మరణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఆయన ఇంటికి వెళ్లి, శ్రీ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ కుటుంబ సభ్యులకు తమ సంతాప, సానుభూతులను వెల్లడించారు.

చిత్రవిచిత్రం

ముగ్గురు కాదన్న మహత్తరమైన పాత్ర

భారతదేశం గర్వించదగ్గ కళాకారులు బహు అరుదు. అట్టివారిలో శివాజీ ఒకరు. అందరూ ఆయన్ను మహానటుడు అనటానికి సంకోచించరు.

ఒకపాత్రను తమిళభాషలో శివాజీ అద్వితీయంగా పోషించిన చిత్రాన్ని చూసిన ముగ్గురు ఆగ్రనటులు ఆపాత్రను తెలుగు భాషలో పోషించడానికి శక్తివంతులమికాము అని అంగీకరించారంటే.. శివాజీ ఎంతటి ప్రతిభావంతుడో అర్థమవుతుంది.

"బంగారు పతకం"

ఆనాడు మన అక్కినేనికి "దేవదాసు" పాత్రద్వారా ఎంతటి ఖ్యాతి లభించిందో, యీనాడు శివాజీకి "బంగారు పతకం" పాత్రద్వారా అంతటి అవస్థత్వం అబ్బింది.

మంచి చిత్రాల సంస్థగా పేరందిన గీతా ఆర్టు ప్రొడక్షన్స్‌కు "బంగారు పతకం" వర్ణ చిత్రం బంగారాన్ని పండించేది తథ్యము అని ఎందరో భావిస్తున్నారు.

"కళావాచస్పతి"

శివాజీగారికి తెలుగులో మన జగ్గయ్య పెద్ద విస్పెటీ అనెడి యదార్థం ప్రేక్షకులు ఎరిగినదే.

"బంగారు పతకం" చిత్రానికి రాజశ్రీ మాట...పాటలను, సత్యం సంగీతాన్ని సమకూర్చారు.

కె. ఆర్. విజయ, ప్రమీల, శ్రీకాంత్ ముఖ్యపాత్రలను పోషించిన యీ చిత్రానికి దాసరి సత్యనారాయణ.... అల్లు అరవింద్ నిర్మాతలు.

జులై రెండున "బంగారుపతకం" చిత్రం ఆంధ్రదేశంలో విజయయాత్ర సాగించబోతుంది.

శ్రీనివాస్

పాలిటెక్నిక్ పరీక్షలు

ఆయ్యా, మొదటి సంవత్సరము పన్నెండంటరీ రిజల్ట్స్ మే నెల 26 తారీఖనాడు ప్రకటించినారు. అందులో తప్పినవారు మూడులోజులలో ఫీజు కట్టమన్నారు. తిరిగి పరీక్ష జూన్ 10వతారీఖునాడు పరీక్షలు జరుగునని ప్రకటించి యున్నారు. ఇలా ప్రకటించటము చాల అన్యాయము. చివరి సారి వారు ఈ పదునాలుగు దినములలో చదువుట చాల కష్టము. దయవుంచి సరియగు వ్యవధి ఇవ్వవలసినదిగా ప్రార్థించుచున్నాను.

యు. శ్రీనివాసరావు, బిట్రగుంట.

ఆర్డినన్సు తరువాత

ఆర్యా, విద్యామంత్రిగారు ప్రతినెల 5వ తేదీలోపుగా ఉపాధ్యాయులందరికి జీతాలు చెల్లించాలని ఆర్డినన్సు జారీచేసినారు.

ప్రస్తుతము 3నెలల నుండి కొందరికి (మార్చి, ఏప్రిల్, మే 76) జీతాలులేవు ఇటుప్రభుత్వము ఇవ్వదు, అటు మేనేజ్‌మెంటు చెల్లించదు.

అదే విద్యాసంస్థల ఆఫీసులలో గుమాస్తాలందరు ఒకటవ తేదికే జీతాలు తీసుకొంటారు.

ఉపాధ్యాయులోకాన్ని నిర్లక్ష్యము చేసిన సమాజమునకు మోక్షములేదు.

పి. లక్ష్మణ్ణి (టీచరు) సెంట్ ఆంథోనీస్, అప్పర్ ప్రైమరి స్కూలు, ఆదోని.

కులమత నిర్మూలన

ఆర్యా, కులమత నిర్మూలన జరగవలెనంటూ అందరూ పదేపదే చెపుతున్నారు. దానికొరకై ఏదో చేస్తున్నారు. అయితే కులమత నిర్మూలనకంటూ ఒకవైపు సదస్సులూ, సన్మానాలూ జరుపుతూ వేలాకొద్దీ కులాలను ఎత్తివూపే పనులు చేయడం (ఉదా॥ హరిజన మహానభల వంటివి, కళాశాలలో కులాలపేర్లు అడగడం) సమంజసం కాదు. వ్యక్తులు తమ పేర్లలోని కులాలను తెలిపే పదాలను తీసివేసుకుంటే బహుమతు లివ్వడం, వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారికి సన్మానాలు జరపడంతోటే కులమత నిర్మూలన జరగదు. ప్రభుత్వం కులమత నిర్మూలన కంటూ చిత్తశుద్ధితో కృషి చేయదలిస్తే ఈ క్రింది చర్యలు తీసికోవడం అవసరం.

వర్ణాంతర వివాహాలను యితోధికంగా ప్రోత్సహించాలి.

వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులలో ఒకరికి ఉద్యోగపు హోదీలు యివ్వాలి.

కళాశాలలోను, ఉద్యోగాల విషయంలోను కులంపేరు అడిగే పద్ధతికి స్వస్తి పాపాలి.

కళాశాలలలోను, ఉద్యోగాలలోను వెనుకబడిన తరగతులకంటూ వున్న రిజర్వేషన్లు రద్దుచేసి, ఆ రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి కేటాయించాలి. ఆర్థికంగా వెనుకబడినవారు అన్ని కులాలలోను వున్నారు.!

బి. వి. నరసింహారావు, కార్యదర్శి, విద్యార్థిసంఘం తోటవారి పాలెం, (ప్రకాశం జిల్లా.)

కత్తిపాల విక్రయం

ఎమ్మిగనూరు, జూన్ 16: స్థానిక పురపాలక సంఘం నరసాపుద్దుల్లో కత్తిపాల అమ్మిన వేరానికి వడ్డె రంగప్ప అనే పాల వ్యాపారికి ఆదోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ రు. 200 జరిమానా, ఒక నెల కఠిన జైలు శిక్ష విధించారు.

ప్రజలు బాధ్యతలు గుర్తించి మెలగాలి: గూడూరు పర్యటనలో మునుస్వామి ఉద్బోధ

(స్వకీయవిలేఖరి)

వెంకటగిరి, జూన్ 15: మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఈ నెల 8 వ తేదీన గూడూరు, సూళ్లూరుపేట నియోజక వర్గాలలో పర్యటించారు. గూడూరు శాసనసభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, తహసిల్‌దారు శ్రీ పార్థసారథి మంత్రి వెంటవున్నారు.

గూడూరు తాలూకా చంబుడుపాలెంలో రక్షిత మంచినీటి పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి ఆరునూత్రాల పథకం క్రింద ప్రభుత్వం లక్షరూపాయలను మంజూరు చేసింది. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని శ్రీ మునుస్వామి విజ్ఞప్తి చేశారు. జాలరులకు సహకార సంఘం ఏర్పాటుకు సహకరిస్తామని ఆయన వాగ్దానం చేశారు. కోట పంచాయతీసమితిలోని బల్లవోలు, కోవూరువారి పాలెం హరిజన గిరిజనుల కోసం ఆరుగొట్టపు బావుల త్రవ్వకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ బావులవల్ల 30 మందికి లాభం కలుగుతుంది. 14ఎకరాల భూమి సాగు అవుతుంది. కోటగ్రామంలో శ్రీమతి పెళ్లేటి శ్రీదేవమ్మ స్మారక ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. సభకు నెల్లూరు జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రజలు ప్రభుత్వం కలుగజేస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఉద్బోధించారు. వివిధ రంగాలలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ నిర్వహణకు ప్రజలు ముందుకువచ్చి బాధ్యతాయుతంగా సహకరించి పౌరబాధ్యతలు ఈ నాడు ప్రధానమయినవిగా వున్నాయని ఆయన చెప్పారు. కోట పంచాయతి హరిజనవాడలో రీడింగ్ రూమ్‌ను మంత్రి ప్రారంభించారు.

బుర్జువారిపాలెం హరిజన వాడలో రక్షిత మంచినీటి పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఆరు అంశాలపథకం క్రింద ఈ పథకానికి ప్రభుత్వం 35 వేల రూపాయలను మంజూరు చేసింది. 50 వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేస్తున్న తీపలపూడి రక్షిత మంచినీటి పథకానికి కూడా మంత్రి శంకుస్థాపనచేశారు. రావిగుంట హరిజనబహిళార్థ సాధక ఉపకేంద్రం భవనానికి శ్రీ మునుస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం ఈ ఏడాది విద్యుదీకరణకు సామాన్య నిధుల క్రింద 5 కోట్ల రూపాయలను కేటాయించిందని, ప్రతినియోజకవర్గంలోను 4, 5 గ్రామాలు విద్యుదీకరణ చేయబడతాయని తెలుపడం జరిగింది.

శ్రీ బి. డి. జత్తీ

సోలాపూర్, జూన్ 16: ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. జత్తీ రిటరయిన పిదప తమ జీవిత కాలాన్ని కర్ణాటకలోని బసవ కల్యాణ్ వెళ్లబుచ్చుతారు. వీరశైవ లింగాయత్ మతయొక్క విప్లవ నాయకుడు కీ. శే. శ్రీ బసవేశ్వర్ మునుపు ఇక్కడే వుండేవారు.

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

(ఇది దైవ నిర్ణయమయి ఉంటుంది. విధి విధానమును బట్టి మానవ జీవితములో వివిధ పరిణామాలు కలుగుతూ ఉంటాయి. అని అనుసర నీయములే గాని విమర్శనీయములు కావు. ఏ వ్యక్తి నీ నిందించ వలసేది లేదు. ఎంతటి వారున్నూ విధి నిర్ణయమునకు తలబగ్గవలసిందే— అని రాముని అభిప్రాయం.)

కృతాంత ఏ నసౌమిత్రే !
ద్రష్టవ్యో మత్ప్రవాసనే
రాజ్యస్య చవి తీర్ణస్య
పునరేవ నివర్తనే 15

లక్ష్మణా ! యింకొక రహస్యం చెప్తున్నాను విను. గడియ క్రిందట వరకు నేను పట్టాభిషేకానికి సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడు వనవాసానికి వెళ్లనున్నాను. నాయన గారు రాజ్యాధికారం నాకువాగ్దత్తం చేశారు. తిరిగి దానికి మార్పు కలిగింది. ఇదంతా ఏమిటో తెలుసునా? దైవ నిర్ణయం . . . . కనక యీమార్పులో ఎవరూ కారణ లేరు. (నా వన వాసానికి కైకమ్మను నిందించి ప్రయోజనం లేదు.) ఈశ్వర సంకల్పం ఆమెనోట అలాగనిపించింది.)

కైకేయ్యా : ప్రతిపత్తిర్హి
కథం స్యాన్మమ పీడనే
యది తస్యాః భావ్యోయం
కృతాంత విహితో భావేత్ 16

నాకు యీలాటి వనవాస రూపక్లేశం కలగడానికి కైకేయి కేమి సంబంధం ఉంది ? దైవ నిర్ణయం ననుసరించి ఆమె కేలాటి కోరిక పుట్టింది. దైవ నిర్ణయం ఇంకొక విధముగా ఉంటే ఆమె కీలాటి అభిప్రాయమే కలగదు కదా! (కనక కైకమ్మను దూషించడానికి మన కేలాటి కారణమున్నూ కనిపించదు.)

జానాసిహి యథా సౌమ్య !
న మాతృషు మమాంతరం
భూత పూర్వం విశేషోవా
తస్యామయి సత్యేసిహ 17

లక్ష్మణా ! యిక మన కుటుంబ విషయం నీకు తెలిసినదే. తల్లుల విషయమై నాకు యీ నిమిషం వరకూ ఒకరు ఎక్కువ అనీ ఒకరు తక్కువ అనీ భేదము బుద్ధి లేదు. అలాగే కైకమ్మకు కూడా తన కొడుకునీ నేనునీ భేధ భావం లేదు.

[సశేషం]

రాశిఫలం

17-6-1976 గురువారం
శ్రీ సం 1898 జ్యేష్ఠ మాసం 27

మేషం :— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :— ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి.

మిథునం :— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి రావలసిన డబ్బు అందుతుంది.

కర్కాటకం :— ఉద్యోగంలో శ్రమ పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

సింహం :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల :— సాహిత్య కళారంగాల్లో మీకీర్తి రాణిస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం :— మీకార్యక్రమాలు ఆడంబరంగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

ధనుస్సు :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

మకరం :— మీ శ్రమకు తగిన ఫలితం లభించగలదు. కుటుంబ కార్యక్రమాలు బాగుంటాయి.

కుంభం :— మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :— ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

-మహేష్

బెజవాడ



"హమ్మయ్య! ఇకనుండి నేను 'రేప్'లు చెయ్యనవసరం లేదు!"

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

లోకేష్ - విటాన్‌కర్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇరిగేషన్ & పవర్ డిపార్టుమెంట్

(ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ కాలువల సర్కిల్,

లింగంగుంట్ల.

టెండరు నోటీసు నెం. 2/76-77

పనిపేరు: పిల్లుట్ల - గోవిందపురము మార్కెట్ రోడ్డునకు కి. మీ. 7.24నుండి 15.00 కి.మీ. వరకు 75 మి. మి మందము వొడకలు పేనుతో వ్రత్యేక మరమతులు చేయుట.

పైన తెలిపిన పని చేయుటకు సీలుచేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జునసాగరు కాలువల సర్కిలు, లింగంగుంట్ల, నర్సరావుపేట పోస్టు (522 601), గుంటూరుజిల్లా వారికే రిజిస్టరు కాబడిన క్లాసు iii లోపైబడిన కాంట్రాక్టర్లు మండి సదరు ఆఫీసులో తేది 9.7.76 సాయంత్రము 4.00 గం. ల వరకు తీసికొనబడి, అదే రోజున 4.30 గం. లకు తెరువబడును.

i కాంట్రాక్టు పారము : ఎల్. ఎస్.

ii ధరావతు సొమ్ము : రు. 2,550.ఆ

iii బ్యాంకు గ్యారంటీ : రు. 1,700లు

బ్యాంకుగ్యారంటీ లేని పక్షమున రు.1,700లు డిమాండు డ్రాఫ్టు పంపవచ్చును.)

iv పనిపూర్తి కావలసినకాలము:4మాసములో

v టెండరు షెడ్యూలు ఖరీదు: 20.85

1. వస్తుతము అమలులో ఉన్న నిబంధనల ప్రకారము రిజిస్టరు కాబడిన కాంట్రాక్టరుల వద్ద మండి, సదరు రిజిస్ట్రేషన్ కాబడిన పత్రములతో సహా టెండరుల షెడ్యూళ్ల కొరకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కాలువల సర్కిల్, లింగంగుంట్ల వారి కార్యాలయములో తే. 26.6.76దీ వరకు తీసికొనబడును. ఆ తేదీ తరువాత వచ్చు దరఖాస్తులు సాధారణంగా స్వీకరింపబడవు.

పైన ఉదహరించిన ప్రకారము టెండరు షెడ్యూళ్ల ఖరీదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, లేక తదితర జాతీయం కాబడిన బ్యాంకులలో గాని 'పే ఆండ్ ఎకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, లింగంగుంట్ల'' వారి పేర స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట బ్రాంచిలో చెల్లింపబడుటకు డిమాండు డ్రాఫ్టును పొంది దరఖాస్తులో జతపరచవలెను.

టెండరు షెడ్యూళ్లు 28.6.76 తేదీ నుండి 5.7.76 తేదీ వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కాలువల సర్కిలు, లింగంగుంట్ల వారి కార్యాలయము నుండి సదరు కార్యాలయము పనిచేయు వేళలలో ఉదయం 10.30 గం. ల నుండి సాయంత్రం 5.00 గం. ల వరకు పొందవచ్చును. టెండర్లు షెడ్యూళ్లు స్వయంగా గాని, వారి అనుమతి పొందిన ఏజెంటు ద్వారా గాని పొందవచ్చును. టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. పోస్టుద్వారా పంపగోరు దరఖాస్తులు అనర్హతకు గురి అగును. ఈ విషయము తెలియపరుస్తూ అదనముగా రు. 5 లకు డిమాండ్ డ్రాఫ్టును పంపి సదరు దరఖాస్తు ఫారంతో జతపరచవలెను. పోస్టులో పంపబడు టెండరు షెడ్యూళ్లు ఏ విషయంలో సంభవించు ఏ విధమయిన జాప్యమునకు గాని, నష్టమునకు గాని డిపార్టుమెంటువారు బాధ్యత వహించరు.

2. టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు.

3. నాగార్జునసాగరు కాలువల చీఫ్ ఇంజనీరువారి వద్ద రు. 50,000 లు ధరావత్తు చేయని కాంట్రాక్టర్లు పైనుదహరించిన ధరావత్తు సొమ్మును టెండర్లు పిల్చే సమయంలోను, మరియు ఉదహరించిన మొత్తమునకు షెడ్యూల్డు లేక షెడ్యూల్డేతర బ్యాంకుల నుండి పొందిన గ్యారంటీ సర్టిఫికెట్టు సమయంలో దాఖలా చేయు పక్షమందును.

4. నాగార్జునసాగరు కాలువల చీఫ్ ఇంజనీరువారి వద్ద రు. 50,000 ధరావత్తు చేసి నిర్మీత ఫారముతో కూడిన టెండరు వారిని కాంట్రాక్టర్లుపై నుదహరించిన ధరావత్తు సొమ్ములో 2/3 వంతు మాత్రమే చెల్లింపవచ్చును. బ్యాంకు గ్యారంటీ అవసరములేదు.

5. సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కాలువల సర్కిల్, లింగంగుంట్ల వారు ఏ ఒక్క టెండరు గాని, లేక అన్ని టెండర్లుగాని ఎట్టి కారణము నూపకయే తిరస్కరించుటకు సర్వ హక్కులు పొంది ఉన్నారు.

(సం) యస్. వి. యస్. కృష్ణ

సూపరింటెండింగ్ ఇంజనీరు.

నర్సరావుపేటపోస్టు 8.6.76

బి. కాం. ఆనర్స్ పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, జూన్ 16 : ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు 1976 ఏప్రిల్‌లో జరిపిన బి. కాం. ఆనర్సు రెండవ, మూడవ సంవత్సరం పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల రిజిస్టరు నంబర్లు తాత్కాలిక జాబితా ఈ దిగువ ప్రచురిస్తున్నాం. కొన్ని సబ్జక్టులలో పాసయినవారు తాము ఏ ఏ సబ్జక్టులలో ఉత్తీర్ణులైందీ తమ తమ కళాశాలలో తెలుసుకోవచ్చు.

పూర్తి పరీక్షలలో ఉత్తీర్ణులు : 68306 08 09 28 29 30 32 34 41 46 48 54 57 60 63 76 83 405 09.

కొన్ని సబ్జక్టులలో మాత్రమే ఉత్తీర్ణులు: 68302 03 04 05 07 10 11 12 13 15 17 18 19 21 22 23 24 25 26 31 33 35 36 37 38 39 40 42 43 44 45 47 49 50 51 53 55 56 58 59 61 62 64 65 67 68 69 70 71 73 74 75 77 84 85 86 87 89 90 91 94 95 96 98 400 01 02 03 06 08 10 11 12 14 17 24 25 32 33 35 38 41 46 47 48 50 51 52 53 54 55 56 57 58 60 61 62 63.

మూడవ సంవత్సరం

ప్రథమ శ్రేణిలో ప్రతిభానుసారం ఉత్తీర్ణులు :— 68515 72 81 74 03.

రెండవ శ్రేణిలో ఉత్తీర్ణులు : 68517 19 23 41 43 45 47 48 49 53 73 85 89.

తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులు : 68550 51 54 60 65 87.

కొన్ని సబ్జెక్టులలోమాత్రం ఉత్తీర్ణులు 68505 10 14 16 18 20 21 22 24 26 27 28 30 31 32 33 34 37 39 42 44 46 52 56 57 58 59 61 63 64 66 67 68 69 75 78 79 80 82 86 88 90.

మార్కులు జాబితాలను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంటు అండ్ కామర్సు ప్రిన్సిపాలు నుంచి 25వ తేదీన గాని, ఆ తరువాత గాని పొందవచ్చు.

రష్యా పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగివచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతమిస్తున్న మంత్రివర్గ సహచరులు.

ఇతరులకు భయం కలిగించే స్థాయిలో విమాన బలాల సన్నద్ధత అవసరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 16 : మన దేశంపై దురాక్రమణకుగానీ సైనిక సాహసాన్నత్యాలకుగానీ దిగడానికి ఇతరులకు భయం కలిగే స్థాయిలో విమాన బలం దేశ రక్షణకు సర్వసన్నద్ధంగా వుండాలని విమాన బలాధిపతి ఏర్ చీఫ్ మార్షల్ హెచ్. ముల్లాస్‌కర్ అన్నారు.

116వ పైలట్స్ కోర్సు 58వ గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్స్ కోర్సు పూర్తి అయిన సందర్భంగా శిక్షణకిక్కడికి సమీపంలోని నిమాసబలం శిక్షణ సంస్థలో నేటి ఉదయం జరిగిన పాసింగ్ అవుట్ పెరేడ్‌లో పాసయినస్తూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చైతన్యవంతమైన నాయకత్వంలో దేశం అన్ని రంగాల లోనూ పురోగమిస్తోందని, పురోగతికి దీటుగా విమానబలం సిబ్బంది కూడా కష్టపడి పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను బలపరచాలని ఆయన అన్నారు.

విమానాలను నడపడంలో సామర్థ్యాన్ని సంపాదించుకోవడంతోపాటు సురక్షితంగా నడపడం కూడా అవసరమని, ఒక విమానాన్ని పోగొట్టుకున్నామంటే అది మనకు సన్నద్ధగాక శత్రువుకు లాభం కాగలదని ఆయన అన్నారు. విమానబలం సిబ్బంది తమ పరికరాల ప్రాణ ప్రదంగాపరికర్షించుకోవాలని ఉద్బోధించారు.

శ్రీమతి గాంధి నాయకత్వంలో దేశం సాధించిన పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, జాతీయ ఉత్పత్తి పెరుగుదల 1974 లో ఒక శాతంగా వున్నది, 5 శాతానికి పెరిగిందని అలాగే పారిశ్రామికాభివృద్ధి కూడా 2 నుంచి 3.9 శాతానికి పెరిగిందని ఆయన అన్నారు, రూపాయి విలువ పెరిగిందని, 1974లో 24 శాతంగా వున్న ద్రవ్యోల్బణం 1975 కి 1.4 శాతానికి తగ్గించబడిందని ప్రపంచంలోనే ఇది అపూర్వమైన విషయమని ఏర్ చీఫ్ మార్షల్ అన్నారు.

అంతర్జాతీయ సంబంధాలు అభివృద్ధి చెందాయని, ఉభయదేశాలని ఇరుగుపొరుగుదేశాలతో భారత్ శాంతియుత సహజీవనాన్ని సాగిస్తోందని ఆయన అన్నారు.

అంతకుముందు: ఏర్ చీఫ్ మార్షల్ శిక్షణ పూర్తి చేసుకుని ఆఫీసర్లుగా విమాన బలంలోకి అడుగు పెడుతున్న సిబ్బంది విన్యాసాన్ని తిలకించారు. పైలట్‌లకు, నెవిగేషన్‌లో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన ఆఫీసర్లకు ఆయన వింగ్స్ బహూకరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో విమాన చోదకులు, సరంత పాలనా వ్యవహారాలు, లెక్కలు, లాజిస్టిక్స్ మొదలైన విభాగాలకు చెందిన అధికారులు వున్నారు. కొన్ని మిత్రరాజ్యాల కాడెట్లు కూడా ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో వున్నారు. విమాన చోదకులు పాకిస్థాన్‌లోని పానిగేటర్లు, బెంగాల్‌లోని కేంద్రాలలో శిక్షణ పొందారు. గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్లు విమాన బలశిక్షణ కేంద్రంలో శిక్షణ పొందారు.

విమాన చోదకుల శిక్షణ ప్రథమ బహుమతి—ఇద్దరం (స్వార్డ్ ఆఫ్ ఆనర్), రాష్ట్రపతి పతకం పైలట్ ఆఫీసరు వి. పి. సింగ్‌కు లభించాయి.

ద్వితీయ బహుమతి విమాన బలాధిపతి ట్రాఫీ పైలట్ ఆఫీసరు నవ్‌లేడ్ సింగ్‌కు లభించింది.

గ్రౌండ్‌డ్యూటీ ఆఫీసర్లకోర్సులో ప్రథమ బహుమతి రాష్ట్రపతిపతకం పైలట్ ఆఫీసరు కె. వారాయణన్‌కు, ద్వితీయ బహుమతి పైలట్ ఆఫీసరు టి. వి. బాబుకు లభించాయి.

అంతకు ముందు నేత్ర పర్వమైన విన్యాసం పదిగింది. భారతదేశంలో తయారైన 20 కిరణ్ విమానాలకూడా విన్యాసంలో పాల్గొన్నాయి.

ఏర్ చీఫ్‌మార్షల్ ప్రసంగానికి ముందు విమానబల శిక్షణ కేంద్రం కమాండెంట్ ఏర్ వైస్ మార్షల్ హెచ్. ఆర్, చిట్నాస్ నివేదికను చదివారు.

నిన్న విమానబలాధిపతి ఇక్కడికి వచ్చినప్పుడు ఏర్ వైస్ మార్షల్ హెచ్. ఆర్. చిట్నాస్, ఏర్ మార్షల్ ఎం. బార్కర్ ఆయనకు స్వాగతం చెప్పారు.

పెరేడ్‌ను పైలట్ ఆఫీసర్ వి. పి. సింగ్, విమానాల విన్యాసాన్ని వింగ్ కమాండర్ ఎస్. ముత్తాణి నిర్వహించారు.

హైదరాబాద్‌లో జాతీయ హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలు

బెంగుళూరు, జూన్ 16: అఖిల భారత హార్డ్ కోర్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు హైదరాబాద్‌లో డిశంబరు నాసంలో జరుగుతాయి. ఇవి ఆనెం 6వ తేది నుండి 12వ తేది వరకు నిర్వహింపబడుతాయని భారత టెన్నిస్ సమాఖ్య కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ దిలీప్‌బోస్ తెలియజేశారు.

అఖిల భారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ వార్షిక సర్వ సభ్య సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం అధ్యక్షుడుగా ఎన్నికైనారు. కర్ణాటక సమాచార శాఖమంత్రి శ్రీ ఆర్. గుండురావు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

గోవింద రెడు ఒలింపిక్ మాచ్‌లలో పాల్గొనలేనివైనం

పారిస్, జూన్ 16: గత వారాంతం ఇక్కడ జరిగిన ఒక హాకీ పోటీలో గాయపడిన ఫార్వర్డ్ ఆటగాడు గోవింద కోలుకుంటున్నాడని స్థానిక వైద్యాధికారులు తెల్పారు. అయితే 'కార్ బోన్'కు ఫ్లాస్టర్ వేసి వుంచాల్సి వుంటుంది. ఆయన జులై 18, 19 తేదీలలో జరిగే మంట్రియల్ ఒలింపిక్స్‌లో రెండు మాచ్‌లలో పాల్గొనలేక పోవచ్చునని అధికారులు తెలిపారు.

హైదరాబాదు, జూన్ 16: స్థానిక అగర్‌వాల్ (జూనియర్) క్రికెట్‌క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ పురేందర్ అగర్‌వాల్, కోశాధికారి: శ్రీ అనిల్, బి. పటేల్, కార్యదర్శి: వినోద్‌కుమార్, వైస్—కాప్టెన్ శ్రీ ప్రమోద్ కుమార్, ఎంపిక సంఘం సభ్యులు: శ్రీయుతులు సర్దార్ హెచిందర్‌సింగ్, అశోక్‌సింగ్ టాకూర్, సురేష్‌గుప్త.

నగర వార్తలు

ఆచంట జానకిరామ్‌కి ఆంధ్ర మహిళాసభ సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17: సుప్రసిద్ధ రచయిత శ్రీ ఆచంట జానకిరాం 73వ జన్మదినోత్సవ సందర్భంగా స్థానిక ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యంలో ఒక సన్మానాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ జానకిరాం ఇంగ్లీషులో రచించిన 'తెలుగు మహాకావ్యాల ఈ షడ్దర్శన వ్యాస సంపుటిని' వెలువరించారు.

సన్మానోత్సవ సభకు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఎస్. రావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, డాక్టర్ బి. రామరాజు, డాక్టర్ నాయని కృష్ణకుమారి, శ్రీమతి వై. సీతాకుమారి, శ్రీమతి సుగుణమణి శ్రీమతి ఆచంట శారదా దేవి, శ్రీ జానకిరాం సాహిత్య సేవను కొనియాడుతూ గ్రంథాన్ని ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

గ్రంథాన్ని శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్‌కు అంకితం ఇచ్చారు.

శ్రీమతి స్వరాజ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర మహిళా కళాశాల ఆవరణలో శ్రీ జానకిరాంరచించిన చిత్రాలప్రదర్శనకూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను శ్రీ దేశ్‌ముఖ్ ఆవిష్కరించారు.

ప్రదర్శనలో చిత్రాలన్నింటినీ ఆంధ్ర మహిళా సభకు చెందిన కార్యాలయాలలో అలంకరించుకోడానికి శ్రీ జానకిరాం బహూకరించారని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్వరాజ్యలక్ష్మి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ సినీగాయని గాయకుల సంఘంవారు ఈ రోజు సాయంత్రం 6 గం. లకు శ్రీ నూతలపాటి సత్యం, శ్రీ సీతాపురం నాగేశ్వరరావులను రవీంద్రభారతిలో సన్మానిస్తారు.

చిక్కడపల్లిలోని సింగంబావీకు సమీపంలో పోలీసు స్టేషను పేరును చిక్కడపల్లి పోలీసు స్టేషనుగా మార్చినట్లు పోలీసు కమిషనర్ ప్రకటించారు. యింతవరకు ఈ స్టేషనును ముషీరాబాద్ పోలీస్ స్టేషనుగా వ్యవహరించేవారు.

తిరుమలపుష్కరిణివిషయంలో శ్రీ రామనాథశాస్త్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 16: తిరుమల పుష్కరిణి పవిత్రతను పరిరక్షించి, ఆయా దేవస్థానాలకు సంబంధించిన పవిత్రతలను, ఆయా సంప్రదాయానికి సంబంధించిన ఆగమ పండితులను సంప్రదించి దేవాదాయ ధర్మాదాయ శాఖవారు వ్యవహరించ వలసిన తగు చర్యలను తీసుకోవలసిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీయుతుల రామనాథశాస్త్రి ఒక ప్రకటనలో పేర్కొని చెప్పినారు.

ముందు ఒక పని తొందరపడి చేసినదే, దాన్ని సమర్థించుకునే ఆగమవిధంగా వ్యవహరించడం సంచలికరమని కూడా వారు పూనినట్లున్నారు.

తిరుమలలోని పరమపవిత్రమైన పుష్కరిణిలోని రెండు బావులను పూర్తి వ్యవహారంలో తిరుమల తిరుపతి దేవస్థానం వైభవాన సంప్రదాయానికి సంబంధించిన గురువు, ఆంధ్రదేశపు పీఠాధిపతులను, ఆగమశాస్త్రానికి సంబంధించిన ఆగమ శాస్త్రి పండితులను దేవస్థానం అధికారులు సంప్రదించ్చి ఉంటుందని శ్రీ శాస్త్రి తెలుపుతున్నారు.

ఈ సందర్భంలో శ్రీశైలంలో దేవాలయ ప్రాంగణంలో ఉండిన రెండు తీర్థాలను ధర్మదాయశాఖవారు శాస్త్రి సంప్రదాయ పద్ధతిలో పూర్తిగా లోగడ పూర్వంగానున్న ఉదయాలను, అలయాలను పునర్నిర్మించి, పునరుద్ధరించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినారు. శ్రీశైలంలో ఉండే రెండు బావులు మొదలు నుండి ఉన్నవి, తక్కిన తర్వాత ప్రక్షేపాలే అంటున్నారు గూడా కట్టడంగా పరిణమించి నిర్మాణం చేసినవే పరిశీలించి ఉంటుందనీ శ్రీ శాస్త్రి తెలుపుతున్నారు.

ఈ సందర్భంలో శ్రీశైలంలో దేవాలయ ప్రాంగణంలో ఉండిన రెండు తీర్థాలను ధర్మదాయశాఖవారు శాస్త్రి సంప్రదాయ పద్ధతిలో పూర్తిగా లోగడ పూర్వంగానున్న ఉదయాలను, అలయాలను పునర్నిర్మించి, పునరుద్ధరించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినారు. శ్రీశైలంలో ఉండే రెండు బావులు మొదలు నుండి ఉన్నవి, తక్కిన తర్వాత ప్రక్షేపాలే అంటున్నారు గూడా కట్టడంగా పరిణమించి నిర్మాణం చేసినవే పరిశీలించి ఉంటుందనీ శ్రీ శాస్త్రి తెలుపుతున్నారు.

అంతరించిపోతున్న అపూర్వవన్య ప్రాణి రక్షణ

బొంబాయి, జూన్ 16: పసిఫిక్ సముద్రంలోని శాంటాక్రజు ద్వీపసమూహంలో పుట్టి మనిషి పోలిన ఒక అపురూపమైన జంతువు వున్నది. ఈ జంతువు సంతతి అంతరించిపోయిందా శాస్త్రజ్ఞులు ఈ విద్య చేస్తున్నారు.

ఈ జంతువు దాదాపు మీటరు పొడవుంటుంది. ఆకారంలో ఎలుగుబంటి పిల్లవలె వుంటుంది.

అసలు చరిత్రలో ఈ జంతువుకు ప్రత్యేకమైన ప్రాముఖ్యం లేకుండా పోయింది. మనిషి ఈ ద్వీపసమూహాన్ని నివాసం ఏర్పరచుకున్నప్పటి నుండి అటవీజంతువులు, పక్షులు పెంపుడు జంతువులుగా మారిపోయాయి. ఈ జంతువులు మాత్రం ప్రత్యేకత సంతరించుకుని, ప్రజలకు ప్రియమైనవి. ఈ జంతువులు ఆ ప్రాంతపు పర్యాటకులకు ఆకర్షణగా లోగడ పూర్వంగానున్న ఉదయాలను, అలయాలను పునర్నిర్మించి, పునరుద్ధరించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినారు. శ్రీశైలంలో ఉండే రెండు బావులు మొదలు నుండి ఉన్నవి, తక్కిన తర్వాత ప్రక్షేపాలే అంటున్నారు గూడా కట్టడంగా పరిణమించి నిర్మాణం చేసినవే పరిశీలించి ఉంటుందనీ శ్రీ శాస్త్రి తెలుపుతున్నారు.

ఈ జంతువులు ప్రపంచంలో ఇప్పటికి 300కి లగ్గిపోయింది. పిల్లలు మార్చి నాటికి ఇవి 30—40 మాత్రమే మిగిలాయి. ఇవి అప్పుడే జాగ్రత్త తీసుకోకపోతే ఈ ప్రాణి పూర్తిగా అంతరించి పోయే ప్రమాదం పరిణమించింది. శాస్త్రజ్ఞులు అప్పుడు 20 జంతువులను పట్టుకుని వారి ధనా కేంద్రానికి పంపివేశారు. అక్కడి పిల్ల సంతతిని వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తారు. అయితే ఇంతవరకూ పిల్ల సంతానోత్పత్తికి సంబంధించిన వివరాలు ఏవీ అంతగా తెలియవు.

ప్రజా సాహితి

నిజామాబాదు, జూన్ 16: యువకవుల నిజామాబాదులోని యువ కవులుతలు నిజామాబాదు పేరిట "ప్రజా సాహితి" యువ కవులతల వేదికను ఏర్పాటు చేసుకున్నారు.

ప్రభుత్వ విధానాలను సమర్థిస్తూ పని చేయడం ఈ సంస్థ ఆశయాలలో ఒకటి.

నూతన కార్యవర్గంగా ఈ క్రిందివారు ఎన్నికయినారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఎల్. నర్సింహారావు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. శంకర్, ఎ. ఎస్. పోతన్న, వెన్న గంగాధర్, కార్యదర్శి నలంద్ర, సహాయ కార్యదర్శులు శ్రీ ఏ. వెంటయ్య, బైన దేవదాసు, నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎం. రవీంద్రరెడ్డి, కోశాధికారి శ్రీ నుద్దిబోయిన పార్థసారథి, మరియు సలహాదార్లు శ్రీ ఆర్. ఎస్. శ్రీనివాస్, శ్రీ సి. హెచ్. ప్రభు మరో 13 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఈ నెల చివరికి సంస్థను ప్రారంభించడానికి ప్రయత్నాలు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సంస్థ పక్షాన రెండు పుస్తకాలు ఆవిష్కరింపబడగలవని తెలుస్తోంది. (స్వ. వి.)

సిద్దిపేట సమితిలో ఖరీఫ్‌పంట అధికోత్పత్తికి సన్నాహాలు

సిద్దిపేట, జూన్ 16: ఖరీఫ్ పంట అధికోత్పత్తి కొరకు సిద్దిపేట సమితి తీవ్రముగా కృషి చేస్తోంది. సిద్దిపేట సమితిలో అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను వ్యవసాయదారులకు సరఫరా చేస్తున్నారు. వరిపంట 1000 హెక్టార్లలోను మొక్క జొన్న 400 హెక్టార్లలోను, జొన్నల 1000 హెక్టార్లలోను, ఆముదాలు 3000 హెక్టార్లలోను పెరుకనగ 1500 హెక్టార్లలోను, నల్లల 85 హెక్టార్లలోను సాగుచేయడానికి సిద్దిపేట సమితి నిర్ణయించింది. వ్యవసాయదారులకు కావలసిన విత్తనాలు, సిద్దిపేట వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో వుంచారు. అధిక దిగుబడి నిచ్చే విత్తనాలు జయ ఆర్. పి. డబ్ల్యు—6—12, ఆర్. పి. 4—14 తెల్లహంస, సి—12329, గంగ—5 మొక్కజొన్న, డక్కన్ హైబ్రిడ్ రెడ్‌గ్రామ్ సి. యస్. హెచ్—2, హెచ్.జె—3, మరియు చిల్లిన్ జి. 3,. యస్. పి. 46 వ్యవసాయ శాఖ గోదాములలో లభిస్తాయి.

వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు శ్రీయుతులు బి. జనార్దన రెడ్డి, శ్రీ యం. లక్ష్మి రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయ గాంధి ప్రకటించిన 4 సూత్రాల పథకాన్ని పురస్కరించుకుని గ్రామాలలో పర్యటించి సమావేశములు ఏర్పాటు చేసి మొక్కలను నాటే ఉద్యమం ఆవశ్యకత గురించి వివరించారు. తాలూకా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎ. వి. చంద్రశేఖర రెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. (స్వ. వి.)

మలేరియా నిర్మూలనకు టీచర్ల సేవల వినియోగం

న్యూఢిల్లీ, జూన్ 16 : మలేరియాపై పోరాటం సాగించటానికి క్లోరోక్విన్ టాబ్లెట్లను పంపిణీ చేయటంలో పాఠశాల అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మలేరియాకు గురిఅయ్యే అవకాశం పిల్లలలో ఎక్కువగా వుండటమే యిందుకు కారణం.

టాబ్లెట్ల పంపిణీలో ఉపాధ్యాయుల సేవలనేకాక పంచాయతీలు, ఆరోగ్య తదితర స్వచ్ఛంద సంస్థల సేవలను కూడా ప్రభుత్వం వినియోగించుకోగలదు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం క్రింద ప్రస్తుతం 30 వేల జనాభాకు ఒక వర్కర్ చొప్పున పని చేస్తున్నారు. అయితే మలేరియా యిప్పుడు విస్తృతమైనందున ఎక్కువ మంది కార్యకర్తల అవసరం ఏర్పడింది.

మలేరియా సోకిన పెద్దలకు 24 గంటలలో వ్యాధి తగ్గించాలంటే నాలుగు టాబ్లెట్లు చాలు.

మలేరియా చావులను నివారించటానికి, వ్యాధి విరోధానికీ, నివారణకూ అన్ని రకాలైన పదుపాయాలనూ అవలంబించేయటానికి కేంద్ర ఆరోగ్యశాఖ ఒక పథకాన్ని సిద్ధం చేసింది.

అస్సాంలోని ఒక రకపు మలేరియా దోమల్లో క్లోరోక్విన్ టాబ్లెట్లకు లొంగని జ్వరాన్ని తెప్పించగల శక్తిని పెంపొందించుకోవటం మలేరియా విజృంభణకు కారణమని చెబుతున్నారు.

అంతేకాక మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలలో మలేరియా దోమలు డి. డి. టి. కి లొంగని శక్తి సంపాదించుకున్నాయి.

క్రిమి సంహారక అవుషధాల కొరత, అవుషధాల ఉత్పత్తి ధరలు పెరిగిపోవటం కూడా మలేరియా వ్యాప్తికి దోహదం చేశాయి.

నిజామాబాద్, జూన్ 16: ప్రముఖ ఫ్రెంచ్ ఫోటోగ్రాఫర్ నజర్ హుసేన్ స్టుడియో నిన్న రాత్రి ఎలెక్ట్రిసిటీలేనందున కాలిపోయింది. నష్టం దాదాపు రు 20 వేల వరకు వుంటుంది. (స్వ. వి.)

దేశానికి ఒకే ప్రభుత్వం, చట్టసభ అవసరం: శ్రీ జగన్మోహన రెడ్డి

హైదరాబాదు, జూన్ 16 : దేశమంతటికీ ఒకే ప్రభుత్వం ఉండాలని, పార్లమెంటే ఏకైక చట్టసభ కావాలని రాజ్యాంగ సంస్కరణలను సూచించేందుకు నియమించబడిన స్వరన్ సింగ్ సంఘం, ధైర్యంగా సిఫార్సు చేసి ఉంటే బాగుండి ఉండేదని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన శ్రీ పి. జగన్మోహన రెడ్డి తమ అభిప్రాయం ప్రకటించారు.

రాజ్యాంగంలో మార్పులు అనే విషయంపై ఏర్పాటైన సదస్సులో ప్రసంగిస్తూ, దేశానికంతకూ చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఇవ్వాలి. రాష్ట్ర శాసన సభలు రద్దు చేయాలి. పార్లమెంటు సమావేశంలో లేనప్పుడు అవసరం ఏర్పడితే, రాష్ట్రపతి ఆమోదంతో స్థానికావసరాలను బట్టి ఆర్డినెన్సులు జారీ చేయాలి అని రాష్ట్రాలు అధ్యయన సంస్థ సమిష్టిగా ఈ సూచించారు.

ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషదధ్యక్షులతో గవర్నరు సలహా సంఘం ఒకదానిని ఏర్పాటు చేయ వచ్చునని, శాసన సభలు ఎన్నిసార్లు సమావేశ మయ్యేవో అన్నిసార్లు ఈ సలహా సంఘం సమావేశం అయ్యేటట్టు చూడ దగునని ఆయన సూచించారు. ఈ సమావేశాలలో రాష్ట్రానికి స్థానికమైన విషయాలకు, సందర్భాన్ని బట్టి అవసరమైన విషయాలను చర్చించ వచ్చునన్నారు.

భారత్ లాంటి పేదదేశం అలి నున్నితమైన సమాఖ్య పద్ధతిని భరించ లేదని శ్రీ రెడ్డి అభిప్రాయ పడ్డారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి రాజకీయ శాస్త్ర విభాగం, ఆసియా వ్యవహారాల అధ్యయన సంస్థ సమిష్టిగా ఈ సూచించారు.

ఇంగ్లీషు

ఎల్. యస్. ఎస్.

ధరావతు సొమ్ము : రు. 2,550.ఆ

బ్యాంకు గ్యారంటీ : రు. 1,700లు

బ్యాంకుగ్యారంటీ లేని పక్షమున రు.1,700లు డిమాండు డ్రాఫ్టు పంపవచ్చును.)

పనిపూర్తి కావలసినకాలము:4మాసములో

టెండరు షెడ్యూలు ఖరీదు: 20.85

టెండరు షెడ్యూళ్ల ఖరీదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, లేక తదితర జాతీయం కాబడిన బ్యాంకులలో గాని 'పే ఆండ్ ఎకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, లింగంగుంట్ల'' వారి పేర స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నర్సరావుపేట బ్రాంచిలో చెల్లింపబడుటకు డిమాండు డ్రాఫ్టును పొంది దరఖాస్తులో జతపరచవలెను.

టెండరు షెడ్యూళ్లు 28.6.76 తేదీ నుండి

గౌతమి గ్రూప్ వారి డ్రా ఫలితములు

సంజయ్ గ్రూప్
సభ్యులుగా చేరండి. ఉచితంగా!
జీప్ ఎయిర్ బేగ్
రూ.000లకు జనతా పెర్సనల్ ఏక్సిడెంటు ఇన్సూరెన్సు పాలసీ, జీప్ డాక్యుమెంటు ఫైలు, మరియు బ్యాంకు గ్యారంటీ!
16294 బహుమతులు
ఆదాచేసి ఆదాయం పొందండి! అన్నిప్రాంతములలో మాప్రతినిధులు కలరు
ఆంధ్రప్రదేశ్ సేవింగ్స్ ఫైనాన్సు లిమిటెడ్ రాజమండ్రి - 533101

13-6-76 తేదీన విజయవాడ సిల్మ్ఛాంబర్ ఆఫీసులో శ్రీ యస్. వెంకటనారాయణ, డివిజనల్ మేనేజరు (ఎ. పి. ఎస్.ఆర్. టి.సి. కృష్ణా)వారి సమక్షమందు జరుపబడినవి.

మొదటి బహుమతి రు.2000
నెం. 3160
శ్రీ మాగాపు మహేశ్వరరావు
బి. కొత్తూరు, తూ.గో. జిల్లా

2వ బహుమతి రు. 100 లు
నెం. 5517, 3, 4 బహుమతులు రు. 50 లు, 618, 3003 రు 20 బహుమతులు.
7181, 5105, 3238, 2905, 7134, 3699, 6584, 6695, 7069, 3208, 7040, 3894, 7120, 3937, 3856, 4121, 5609, 7200, 823, 2732.

134 బహుమతులు రు 10లు
చివర నెంబరు 26 మరియు 64 గలని బహుమతులు వచ్చినవి.

సభ్యులు బకాయిలు లేక 4వ వాయిదా పొమ్ము తేది 10-7-76 లోగా మా ప్రాంచీలలోగాని, మా ప్రతినిధులకుగాని, లేదా రాజమండ్రి ఆఫీసుకుగాని చెల్లించగోరుచున్నాము. తదుపరి 4వ డ్రా ది 11-7-76 కాకినాడలో జరుగును.

నేడేసంజయ్ గ్రూప్‌లో చేరండి! వేలసంఖ్యలో బహుమతులు పొందండి!

రేపే వస్తున్నారు

ఉదయం ఆటతో ప్రారంభం....

శ్రీ దుర్గా కళామందిరం	....	విజయవాడ
నాజ్ థియేటర్	...	గుంటూరు
వెంకటేశ్వర విక్చర్ పేలస్	....	ఒంగోలు
బృందావన్ టాకీస్	....	మచిలీపట్టణం
వెంకట్రామ టాకీస్	...	ఏలూరు
విజయ టాకీస్	....	తాడేపల్లిగూడెం
లీలా మహల్	....	పాలకొల్లు
స్వామిజీ టాకీస్	....	భీమవరం
లీలా మహల్	....	అమలాపురం
అశోక్ మహల్	....	రాజమండ్రి
థియేటర్ కల్పన	....	కాకినాడ
ప్రమీలా మహల్	....	అనకాపల్లి
సరస్వతీ విక్చర్ ప్యాలెస్	....	విశాఖపట్నం
రామకృష్ణ థియేటర్	....	శ్రీకాకుళం
త్రి వే ణి	....	అనంతపూర్
రవి విక్చర్ ప్యాలెస్	....	కర్నూలు
సాయిబాబా మూవీలాండ్	....	కడప
ము బా ర క్	....	బళ్ళారి
శ్రీ ని వా స	....	చిత్తూరు
నంగం సినిమా	....	హైదరాబాద్
రీగల్ టాకీస్	....	కైరతాబాద్ (హైదరాబాద్)
శోభనా థియేటర్	....	బాలానగర్ (హైదరాబాద్)
మనోహర్ టాకీస్	....	సికింద్రాబాద్
రాజరాజేశ్వరి టాకీస్	....	వరంగల్
అలంకార్ టాకీస్	....	హనుమకొండ
వెంకటలక్ష్మి టాకీస్	....	ఖమ్మం

20-6-76 నుండి

తిరుపతి	....	రామ్ రాజ్

ముగ్గురుమొనగాళ్ళు
దర్శకత్వం: హేమాంబరధరరావు. రచయిత: నిర్మాత: మహేష్
విజయ కంబైన్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.

ప్రపంచ ఆహార రక్షణ ఏర్పాటుపై రోమ్‌లో చర్చలు

రోమ్, జూన్ 16: ప్రపంచ ఆహార రక్షణ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను గూర్చి చర్చించటానికి ముప్పైఆరు దేశాల మంత్రులు 14వక్కడ సమావేశమయ్యారు. ప్రపంచ ఆహార మండలి తాలూకు మంత్రులస్థాయి మహాసభ ప్రపంచ ఆహార సంస్థ ప్రధానకార్యాలయంలో జరుగుతున్నది.

1974 లో రోమ్‌లో ప్రపంచ ఆహార మహాసభ జరిగింది. ఆ సభ తీర్మానాలను అమలుపరచడానికి సమితి సర్వప్రతినిధి సభ ప్రపంచ ఆహార మండలిని ఏర్పాటుచేసింది.

మంత్రులు మూడు అంచెల ఆహార రక్షణ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చలు జరుపుతున్నారు. ఇందులో అనుకోకుండా ఆహార కొరత ఏర్పడినప్పుడు సహాయం చేయడానికి జరు లక్షల టన్నుల అత్యవసర ధాన్య శ్రేణిని ఏర్పాటుచేసుకోవడం, ప్రపంచ ఆహార ధరలు బాగా పెరిగిపోయే పరిస్థితిలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యపు నిల్వను ఏర్పాటుచేసుకోవడం ముఖ్యమైనవి ఉన్నాయి.

రుణాల పంపిణీలో రాష్ట్ర భూమి అభివృద్ధి బాంకుకు ప్రథమస్థానం

హైదరాబాదు, జూన్ 16: ఆంధ్రప్రదేశ్ కేంద్ర సహకార వ్యవసాయ అభివృద్ధి బాంకు ఋణాలు మంజూరు చేయడంలో దేశంలో ప్రథమ స్థానం అందుకున్నది. 1975—76 లో ఈ బాంకు రు. 27. 74 కోట్లు ఋణాలుగా పంపిణీ చేసింది. మధ్య ప్రదేశ్ బాంకుకు రెండవ స్థానం లభించింది.

ఈ నెల 8, 9, తేదీలలో శ్రీనగర్‌లో, జరిగిన రాష్ట్ర భూమి అభివృద్ధి బాంకుల మహా సభలో ఈ విషయం వెల్లడైంది. రాష్ట్ర సహకార సంఘం రిజిస్ట్రారు శ్రీ టి. లక్ష్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బాంకు సర్వస్ ఇన్‌చార్జి శ్రీ బి. రత్నసభాపతి, బాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. ఏ. హెచ్.రజ్వీ మన రాష్ట్రం తరపున ఈ మహాసభలో పాల్గొన్నారు.

జమ్ము—కాశ్మీర్ వ్యవసాయ అభివృద్ధి బాంకు భవనం నిధికి సుప్రద్భావ చిహ్నంగా శ్రీ రత్న సభాపతి రు. 5000 విరాళం ప్రకటించారు.

బోయిన్‌పల్లి సబ్‌స్టేషన్ ప్రారంభం

వేములవాడ, జూన్ 16: సిరిసిల్ల సహకార విద్యుచ్ఛక్తి సంఘం పరిధిలో 33111 కిలోవాట్ల సబ్ స్టేషన్ గతనెల 29 నుండి పనిచేయడం ప్రారంభించింది.

ఈ విద్యుత్ సబ్ స్టేషన్ 24 గ్రామాలకు 1800 విద్యుత్ పంపు సెట్లకు విద్యుత్ సరఫరా చేస్తుంది.

న్యూఢిల్లీలోని గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ సెస్ పరిధిలోని బోయిన్ పల్లి, నిమ్మపల్లి, గ్రామాలలో సబ్ స్టేషన్లను నిర్మించడానికి రు. 26.97 లక్షలు మంజూరు చేసింది.

వీటివల్ల వినియోగదారులకు విద్యుచ్ఛక్తి సరఫరా గావడమేగాక, విద్యుత్ శ్రేణులపైన విద్యుచ్ఛక్తి వృధా వ్యయాన్ని అరికట్టవచ్చు.

ఈ సబ్ స్టేషన్ల నిర్మాణానికి గాను సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సంస్థ దాదాపు 5 ఎకరాల స్థలాన్ని కూడా రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డువారికి స్వాధీనం చేశారు.

సబ్ స్టేషన్ల నిర్మాణంతో బాటే వీటిలో పనిచేసే సిబ్బందికి గృహవసతి కల్పన కూడా చేపట్టబడుతుంది. (స్వ. వి.)

అనంతపురంలో ఇటీవల 13వ అఖిల భారత 3వ తరగతి ఉద్యోగుల కన్వెన్షన్ జరిగింది. ఆహ్వాన సంఘపు చైర్మన్ శ్రీ బి. వి. జ్వాలనయ్య స్వాగతం ఇచ్చారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ ప్రేమానాథ్. రాయలసీమ అభివృద్ధిబోర్డు చైర్మన్ శ్రీ కె. బి. నరసప్పచిత్రంలో నున్నారు.

సిరిసిల్ల సమితి ఖరీఫ్ ఉత్పత్తి

సిరిసిల్ల, జూన్ 16: కరీంనగర్ జిల్లా సిరిసిల్ల పంచాయతీ సమితికి చెందిన 1976 సంవత్సరపు ఖరీఫ్ ఉత్పత్తి పథకంక్రింద 3200 హెక్టార్లలో వరి, 850 హెక్టార్లలో మొక్కజొన్న, 500 హెక్టార్లలో వేరుశనగ, 170 హెక్టార్లలో బొప్పాయి వేయుటకు నిశ్చయించారు. సకాలములో వానలు రానిచోట్ల పైనర్లు వేయుటకై ఒక వెయ్యి హెక్టార్లు కేటాయించారు.

ఈ పథకంలోని ముఖ్యాంశం రైతుల ప్రత్యేక వ్యక్తిగత సమస్యలను, అవసరాలను గుర్తించి వాటిని తీర్చుట. వీరినే సంవర్ధక కర్షకులంటారు. పద్దెనిమిది గ్రామాభివృద్ధి అధికార్లు సర్కిళ్లనుండి సర్కిల్ ఒకటికి 50 మంది చొప్పున వీరిని ఎన్నుకుంటారు. వ్యవసాయ నిపుణులు తరచుగాకలిసి వారి సమస్యలను పరిష్కరిస్తారు.

బ్లాకు ప్రాంతంలోని నాల్గు అమ్మకం కేంద్రాలు—సిరిసిల్ల, ముస్తాబాద్, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట—ఎరువులు సరఫరా చేస్తాయి. ఇవికాక సహకార రంగంలో ఒక కేంద్రం ఎనిమిది ప్రైవేట్ సంస్థలు ఈ ఎరువుల వ్యాపారం చేస్తున్నాయి.

పదిహేను వెటర్నరీ చికిత్సంచి ప్రదర్శనా క్షేత్రాలను వివిధ పంటల్లో ఏర్పాటు చేయడం, ఇవికాక మూడు ఒక ఎకరం మేనేజ్‌మెంట్ చికిత్సంచి ప్రదర్శనాక్షేత్రాలు నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. మొర్రపూర్ గ్రామంలో అన్ని తరహా పంటలపై అన్ని రకాల ప్యాకేజి పద్ధతులను మొత్తం గ్రామంలో అమలు జరుపుటకు తీర్మానించారు.

పెక్కుచోట్ల భూమిలో జింక్ లోపం ఉండటంవల్ల హెక్టారుకు 25 కి. గ్రా. చొప్పున పది టన్నుల జింక్ సల్ఫేట్ పంపిణీ చేస్తారు. ఆరు సూత్రాల పథకం మరియు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పక్షాన వచ్చే నిధులకై వేరు వేరుగా పథకాలు సిద్ధం చేసారు.

గుమ్మడిపల్లిలో అగ్ని ప్రమాదం

సత్తుపల్లి, జూన్ 16: ఈతాలూకా అశ్వరావుపేటకు 15 కి.మీ. దూరంలోని గుమ్మడిపల్లిలో ఈ నెల 12వ 2 గంటల వేళ అగ్ని ప్రమాదం సంభవించింది. 49 పూరిండ్లు, పాకలు, కొన్ని మేకలు, కొన్ని చిల్లర దుకాణాలు దగ్ధమయినాయి. మొత్తం 50 వేలు ఆస్తి నష్టం జరిగిందని అంచనా. సత్తుపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీ కె. సత్యనారాయణ తమ సిబ్బందితో వెళ్ళి మంటలను అదుపులో పెట్టారు.

గోదావరిలో ఇద్దరు ఆడిటర్ల జలసమాధి

రాజమహేంద్రవరం, జూన్ 16: పోలవరం రేవులో గోదావరి స్నానానికి వెళ్లిన ఆదేశ్‌కుమార్, విజయకుమార్ అనే ఇద్దరు ఆడిటర్లు ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయారు. ఆదేశ్‌కుమార్ శవానికి ఇక్కడ దహన సంస్కారాలు జరిగాయి. విజయకుమార్ మృతదేహాన్ని విజయవాడ తీసుకు వెళ్లారు.

ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లుకు చెందిన వెదుళ్లడిపోలో ఆడిట్‌కోసం వీరు పోలవరం వెళ్లారు. మృత్యువు వారిని అక్కడకు తరుముకుంటూ వెళ్లింది.

మేపాడులో కొట్లాట
పోలీసుల కాల్పుల్లో ఒకని మృతి

హైదరాబాదు, జూన్ 16: ప్రకాశం జిల్లా మేపాడు గ్రామంలో రెండువర్గాలు రాళ్లు విసురుకుంటూవుండగా పోలీసులు తుపాకీకాల్పులు జరపవలసి వచ్చింది. ఈ కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు.

పోలీసు సమాచారంప్రకారం ఈ సంఘటన 13వ తేదీన జరిగింది. రెండువర్గాల వారు ఒకరిమీద ఒకరు రాళ్లు విసురుకోవడం కాకుండా నాటుబాంబులు కూడా విసురుకోవడంవల్ల, పోలీసులు కలుగజేసుకోవలసి వచ్చింది.

ఈ పోరాటంలో ముగ్గురు పోలీస్ కాన్‌స్టేబుళ్లకు గాయాలు తగిలాయి. వారిని కనిగిరి ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాదం నుంచి తప్పించుకున్నట్టుగా తెలుస్తున్నది.

20 ఏళ్ల యువతి హత్య

విశాఖపట్టణం, జూన్ 16: ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోని కొత్త సుంకరపాలెం గ్రామంలో రజక కులానికి చెందిన 20 ఏళ్ల యువతిని ఎవరో దారుణంగా పొడిచి చంపివేసినట్టు తెలుస్తున్నది.

వేమురవాడ నారాయణమ్మ ఆనే ఈయువతి ఒక తోటలో రక్తపుమడుగులో పడివుండగా ఆదివారం కనుగొన్నారు. తర్వాత ఆమెను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి పంపించారు. ఆమె అక్కడ మరణించింది.

నారాయణమ్మ మామూలుగా సమయానికి ఇంటికి తిరిగి రాకపోయేసరికి అనుమానం వచ్చి ఆమెకోసం వెదకడం ఆరంభించామనీ గుండెలమీద కత్తిపోట్లతో ఆమె తోటలో పడివున్నదని తండ్రి చంపయ్య తెలియజేశాడు.

ప్రదేశ్ గంగపుత్ర సంఘ మహాసభ

హైదరాబాదు, జూన్ 16: ప్రదేశ్ గంగపుత్ర సంఘం 5వ మహాసభ లక్డీకాపులోని 'ఇచ్చిబావ' లో జూన్ 20వ జరుగుతుంది. తెలంగాణాప్రాంత గంగపుత్రులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధులు పెక్కుసంఖ్యలో ఈ సమావేశానికి రాబోతున్నారని అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. మల్లయ్య తెలియజేస్తున్నారు.

మహబూబాబాద్‌లో జగ్జీవన్ సహకార పరపతి సంఘం

హైదరాబాద్, జూన్ 14: మహబూబాబాద్‌లో జగజీవన్ హరిజన సంక్షేమ సహకార పరపతి సంఘానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. శంకరన్ ప్రారంభోత్సవం చేశారు.

బదు గ్రామాలలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, తదితర బలహీనవర్గాలకు చెందిన వారికి 104 యిళ్లస్థలాల పట్టాలను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాడిపశువుల కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికి 800 రు. అవాలను రు. 12 పేలు, మరుగు రక్షణకు రు. 5 పేలు ఇండియన్ పోస్టల్ బాంకు మంజూరు చేసిన మొత్తాలను ఆయన పంపిణీ చేశారు.

మహబూబాబాద్ జిల్లా సహకార కేంద్రీయ బాంక్ నాలుగు గ్రామాలకు పంటలు పండించుకునే నిమిత్తం 428 మంది వ్యక్తులకు మంజూరు చేసిన రూ. 1075800 ఆయన పంపిణీ చేశారు.

వరంగల్ జిల్లాకలెక్టర్ శ్రీ పరశ్ రే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ కె. మాధవరావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ టి. గోపాలరావు ప్రసంగిస్తూ, సమాజం మెరుగుకోసం సభ్యులంతా గట్టిగా కృషి చేయాలనీ, ప్రభుత్వం సమకూర్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేసారు.

ఉన్నత విద్యా స్వరూపం: యు. జి. సి. చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 16: కొత్త విద్యా విధానంలోని (క్లాస్ మూడేళ్ళ విద్యాదశ) ఉన్నత విద్య స్వరూపం ఎలా ఉండాలో నిర్ణయించడానికి విశ్వవిద్యాలయ విరాళాల సంఘం చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది.

వివిధ పాఠ్యాంశాలలో కొత్త కోర్సులకు సాధారణ మార్గదర్శ సూత్రాలను రూపొందించే కార్యభారం పదిహేను స్థాయీ బృందాలకు అప్పగించబడినట్లు అధికార ప్రకటన తెల్పింది.

కొత్త విద్యా విధానంలో రెండేళ్ళ హైయ్యర్ సెకండరీ దశతోపాటు మొత్తం పన్నెండేళ్ల పాఠశాల విద్య ఉన్నందువల్ల ప్రస్తుత విద్యావిధానం కన్నా దీని ప్రమాణం బాగుంటుందని భావించబడుతున్నది.

డా॥ చెన్నారెడ్డి

లక్నో, జూన్ 16: గవర్నర్ డా. ఎం. చెన్నారెడ్డికి ఇక్కడి కింగ్‌జార్జి ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగింది. తరువాత ఆయన్ను రాజభవన్‌కు తీసుకువెళ్లారు. ఆయన కులాసాగా వున్నారని ఒక డాక్టరు చెప్పారు.

బాంబేహైనుంచి రోజూ 6000 పీపాల నూనె

న్యూఢిల్లీ, జూన్ 16: బాంబేహైలో రెండు బావులనుంచి వాణిజ్యస్థాయిలో నూనె ఉత్పత్తి తిరిగి ప్రారంభించాక, ఇప్పుడు రోజుకు 6000 పీపాల ముడిచమురు లభిస్తోందని అధికారవర్గాలు తెలియచేశాయి. ముందు ముందు ఇది ఇంకా ఎక్కువ కాగలదని వారన్నారు.

నూనె బావులనుంచి ఉత్పత్తి చేదికవద్దకు, అక్కడినుంచి లోంబాయి నూనె శుద్ధి కర్మాగారానికి గొట్టంమార్గం నిర్మించే పనులు డిసెంబరు వారి నుంచి కొనసాగనికి నూనె సహజ వాయువు సంస్థ ఇంతకుముందే ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది.

కాచార్ జిల్లాకు ముంపు ముప్పు

కలకత్తా, జూన్ 16: వరదల వల్ల కాచార్ జిల్లా ముంపు ముప్పుకు గురి అవుతోందని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరచ్చంద్ర సిన్హా అన్నారు.

ముఖ్యమంత్రుల సమావేశానికి ఢెంగుపూరు వెడుతూ ఆయన ఇక్కడ కొంతసేపు ఆగారు.

ఆ జిల్లాలో రోడ్లు, రైలు, వాయు మార్గాలపై రాకపోకలు స్తంభించిపోయాయి. వరద జలాల మధ్యలో ఇరుక్కుపోయిన వారికి ఆహారాది సహాయం ఆకాశమార్గాన అందించబడుతోంది. కనీసం 20 లక్షల ప్రజ ఈ వరద బీభత్సానికి లోనైనారు. ప్రధాని 2 లక్షల రూపాయలు, ఏ. ఐ. సి. సి. ఒక లక్ష ఈ జిల్లా ప్రజల సహాయార్థం విరాళంగా అనికూడా శ్రీ సిన్హా చెప్పారు.

ఢిల్లీలో వర్షాలు

న్యూఢిల్లీ, జూన్ 16: ఢిల్లీలోనూ పరిసర ప్రాంతాలలోను విస్తృత ఉదయం విస్తృతంగా వర్షాలు కురిశాయి. ఈ దానితో రాజధాని నగరంలోని పల్లపు ప్రాంతాన్నీ జలమయమైనాయి.

హోమియోపతి

భూమియోపతి వైద్య విధానమును నేర్చుకొనండి. వివరములకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002

టైపు రైటింగ్

లేడీయోమాచిన్ కుట్టు, మోటార్ డ్రైవింగ్ కోర్సులు రోజుకొకటి నేర్పబడును. వివరాలకు 1రూ. M.O. పంపుము.
S. B. T. Training Institute, Peddakapu layout, Tirupati



19-6-76 నుండి భీమవరం .... సత్యకృష్ణా ప్యాలెస్‌లో ఉదయం ఆటతో ప్రారంభం!